ఆంధ్రజ్యోతి

**** ఇఫ్తార్ : 6.30 | సహర్ : 5.09 (గురువారం)

ANDHRAJYOTHY



నల్లగొండ

5

బుధవారం 5 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	170	194

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 | కనిష్ఠం 20.4

తాగునీటి కోసం తండ్లాట



మిర్యాలగూడ ఎన్నెస్పీ క్యాంపులో ఇదీ పరిస్థితి

» తీవ్రమవుతోన్న తాగునీటి సమస్య » ఎండిన చెరువులు.. కుంటలు » పడిపోతున్న భూగర్భజలాలు » ఒట్టిపోతున్న బోరు బావులు

తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. చెరువులు, కుంటలు ఎండిపోతుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి బోర్లు, బావులు ఒట్టిపోతున్నాయి. దీంతో పల్లెల్లోనూ దాహం.. దాహం.. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రోజురోజుకూ విస్తరిస్తున్న పట్టణ జనాభాకు సరిపడా నీరు లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అది కూడా రెండు మూడు రోజులకోసారి నీటి సరఫరా అవుతుండడంతో తాగునీటితోపాటు వినియోగానికి కూడా నీరు సరిపడా లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేస్తున్నా అని చెబుతున్నప్పటికీ, అవి అరకొర మాత్రమే సరఫరా అవుతుండడంతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చుతోంది. పలు ప్రాంతాల్లో 15 రోజులకోసారి మాత్రమే నీటి సరఫరా చేస్తుండడంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునిసిపాలిటీల్లో తాగునీటి సమస్యపై 'ఆంధ్రజ్యోతి' పరిశీలన

దేవరకొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతుండడంతో దేవరకొండ మున్సిపాలిటీలో ఇప్పుడిప్పుడే తాగునీటి సమస్య మొదలైంది. మున్సిపాలిటీలోని 20వార్డులకు రెండు రోజులకు ఒకసారి విడతలవారీగా మిషన్‌భగీరథ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలోని శివారు కాలనీలకు పూర్తిస్థాయిలో సరిపడా తాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేవరకొండ మున్సిపాలిటీలో 20 వార్డులకు ప్రతీరోజు 5.2 ఎంఎల్‌డీ నీరు సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం నాలుగు ఎంఎల్‌డీ నీరు సరఫరా చేస్తున్నారు.

సగం బోరు జలాలే

భువనగిరి పట్టణ జనాభా సుమారు 78వేలు. ప్రభుత్వ నీటి లెక్కల ప్రకారం పట్టణానికి రోజుకు 10 ఎల్‌ఎల్‌డీ జలాలు అవసరం. కానీ పట్టణానికి ప్రధాన నీటి వనరు అయిన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ నుంచి రోజుకు కేవలం సుమారు 4.76ఎంఎల్‌డీ కృష్ణాజలాలు మాత్రమే సరఫరా అవుతున్నాయి. శ్రీగ్గ వెంచర్ ప్రాంతంతో పాటు, మరికొన్ని కాలనీలకు రోజువారీగా 0.33 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ జలాలు సరఫరా అవుతుండగా, పట్టణవ్యాప్తంగా ఉన్న 120 పవర్ బోర్ల ద్వారా ప్రతీరోజు సుమారు ఐదు ఎంఎల్‌డీ జలాలను సరఫరా చేస్తున్నామని అధికారులు అంటున్నారు. అలాగే ఇందిరమ్మకాలనీ తదితర బస్తీలకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. పట్టణంలోని 35 వార్డులలో సుమారు 12వేల ఇళ్లకు సుమారు 9,500 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. అయితే కృష్ణా జలాలు బస్తీల వారీగా మూడు రోజులకోసారి, బోరు నీళ్లు రోజు విడిచి రోజు సరఫరా అవుతున్నాయి. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ సికింద్రాబాద్ సైనిక్ పురి రిజర్వాయర్‌నుంచి భువనగిరి వరకు కృష్ణా జలాలను సరఫరా చేసే పైప్‌లైనుకు మరమ్మతులు చేసినప్పుడల్లా కలుషిత నీటి సరఫరా అవుతోంది.

పైప్‌లైనులేని శివార్లు..

పట్టణ శివారులోని కొన్ని ప్రాంతాల్లో నేటికీ పైప్‌లైప్ లేదు. మరికొన్ని ప్రాంతాల్లో నిర్మించినప్పటికీ ప్రధాన పైప్‌లైనుకు, బస్తీలైన్‌కు లింక్ కలపకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఇందిరమ్మ కాలనీ ఏర్పడి సుమారు దశాబ్దం గడుస్తున్న నేటికీ ట్యాంకర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. నందగుట్ట సరస్వతినగర్ వాసులు మినీ ట్యాంకు నుంచి ఎవరికి వారుగా పైప్‌లైన్ ఏర్పాటు చేసుకున్నారు.

హుజూర్‌నగర్‌లో దాహం.. దాహం

(ఆంధ్రజ్యోతి, హుజూర్‌నగర్): హుజూర్‌నగర్ మునిసిపాలిటీలో నీటి ఎద్దడి వేధిస్తోంది. ముఖ్యంగా పట్టణంలోని అంబేడ్కర్‌కాలనీ, గోవిందాపురం, శ్రీనగర్‌కాలనీ, సాయిప్రభాత్‌నగర్ కాలనీ, ఎన్నెస్పీ క్యాంప్, టీచర్స్ కాలనీ, మల్లన్ననగర్, పాత గో దాంబజార్, పబ్లిక్‌క్లబ్ ఏరియా, ఎన్జీవో కాల నీ, చైతన్యనగర్ తదితర ప్రాంతాల్లో నీటిఎద్దడి నెలకొంది. పట్టణంలోని 28 వార్డులుండగా, సగం వార్డులకు సక్రమంగా నీటి సరఫరా కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాలిటీ పరిధిలో 50వేల జనా భా, 38వేల ఓటర్లు, 28 వార్డులు ఉన్నాయి. కాగా పట్టణంలోని ప్రజలకు ప్రతీరోజు 5.5మిలియన్ లీటర్ల నీరు సరఫరా అవసరం ఉండగా, మిషన్ భగీరథ నీరు 2.5 మిలియన్ లీటర్లు మాత్రమే సరఫరా అవుతుంది. అంటే సగం కూడా సరఫరా కావడంలేదు. మిషన్ భగీరథ నీరునిలిచిన సమయంలో బేతవోలు నుంచి సాధారణ నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో 3 బావులు, 32 పవర్‌బోర్లు, రెండు ట్యాంకర్లు ఉండగా 206 హ్యాండ్ పంపులు ఉన్నాయి. కాగా చేతిపంపులలో సగం కూడా పనిచేయడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. బేతవోలు నీరు మాత్రం సక్రమంగా అందడంలేదు. పట్టణంలో 10వాటర్ ట్యాంకులు ఉన్నా దాంట్లో నాలుగు వాటర్ ట్యాంకులకు సక్రమంగా నీరందడంలేదు.

రూ.50లక్షలతో నీటి సరఫరా పనులు

గత ఏడాది డీఎంటీ నిధులు రూ.50లక్షలతో నీటి సరఫరా పనులు చేశారు. గత వేసవిలో ఆరు ట్యాంకర్లతో నీటి సరఫరా చేశారు. ప్రస్తుతం ఈ ఏడాది మునిసిపాల్టీకి రెండు ట్యాంకర్లు మాత్రమే ఉన్నాయి. కాగా ఈ వేసవికి సంబంధించి నీటి ఎద్దడి నివారణకు...

- మిగతా 7వ పేజీలో...

తాగునీటి ఎద్దడి రానివ్వం



దేవరకొండ మునిసిపాలిటీలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. మునిసిపాలిటీలోని అన్ని కాలనీలకు సరిపడా తాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం. అదనంగా నీటిని సరఫరా చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. మునిసిపాలిటీలోని అన్ని వార్డులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- సుదర్శన్, కమిషనర్, దేవరకొండ మునిసిపాలిటీ.

మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా



పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. మిషన్ భగీరథ నీటిని ప్రతీ రోజు సరఫ రా చేస్తున్నాం. పవర్‌బోర్ల ద్వారా కూడా నీటిని అందిస్తున్నాం. ఈ ఏడాది నీటి సమస్యను అధిగమించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి పైప్‌లైన్లు వేస్తున్నాం.

- కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

» ఉదయం 9 నుంచి 12గంటల వరకు పరీక్షలు » నిమిషం నిబంధన సడలింపు

» అదనంగా ఐదు నిమిషాల వరకు అనుమతి » గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచన

» ఉమ్మడి జిల్లాలో 113 పరీక్ష కేంద్రాలు, 58,222మంది విద్యార్థులు



నల్లగొండలోని ఓ పరీక్షా కేంద్రంలో నంబర్లు కేటాయిస్తున్న సిబ్బంది

నల్లగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు వార్షిక పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షల నిర్వహణకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 113 కేంద్రాలను ఏర్పాటు చేయగా, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఇన్విజిలేటర్లను నియమించారు. మొత్తం 58,222 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. గంట ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోనికి విద్యార్థులను అనుమతిస్తారు. నిమిషం నిబంధనను సడలిస్తూ అదనంగా ఐదు నిమిషాల వరకు పరీక్షకు అనుమతించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. ఎండకాలం దృష్ట్యా ప్రథమ చికిత్స అందించేందుకు ప్రతీ కేంద్రం వద్ద ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచుతున్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేస్తారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కౌన్సిలింగ్ కోసం టెలీమానస్ టోల్ ఫ్రీనెం.14416 ఏర్పాటు చేశారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలు తెలియక ఇబ్బంది పడకుండా వారి తల్లిండ్రులకు ఇంటర్ బోర్డు సెల్‌ఫోన్ మెసేజ్‌లు కూడా పంపించింది. ఈ మెసేజ్‌లలో పరీక్షా కేంద్రాల వివరాలతో పాటు పలు సూచనలు చేసింది.

జిల్లాల వారీగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇలా..

జిల్లా	పరీక్షా కేంద్రాలు	ప్రథమ సంవత్సరం	ద్వితీయ సంవత్సరం	మొత్తం
నల్లగొండ	52	13,992	14,730	28,722
సూర్యాపేట	32	8,640	8,308	16,948
యాదాద్రి	29	6,252	6,300	12,552
మొత్తం	113	28,884	29,338	58,222

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

» కేంద్రాల వద్ద 144సెక్షన్ » మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్ఠ నిఘా

» 'ఆంధ్రజ్యోతి'తో డీఐఈవో దస్రునాయక్



నల్లగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 9 నుంచి 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

- మిగతా 8వ పేజీలో...

హంస వాహనంపై నృసింహుడు



● కొనసాగుతున్న అలంకారోత్సవాలు, వాహన సేవలు

● ఉదయం వటపత్రశాయిగా, సాయంత్రం హంసవాహనంపై దర్శనం

● అలరించిన సినీగాయకుల గీతాలాపనలు

• 6లో

'నీట్'కు అన్ని ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండలో నీట్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మే 4న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్)కు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను ఆమె పరిశీలించారు. చర్లపల్లి వద్ద ఉన్న విపస్య, మీర్‌బాగ్ కాలనీలోని నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో నీట్ కేంద్రాల ఏర్పాటుకు మౌలిక వసతులను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లాలో ఐదు నీట్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, అందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్పీఆర్, నారాయణ, అరబిందో పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్డీవో అశోక్‌రెడ్డిని ఆదేశించారు. ఆమె వెంట డీఈవో భిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు ఉన్నారు.

క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

(ఆంధ్రజ్యోతి, కొండమల్లేపల్లి): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. హాస్టల్ వంట గది, స్టోర్‌రూమ్, కూరగాయలు, బియ్యం నిల్వలను పరిశీలించారు. తరగతి గదులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో తాను సందర్శించినప్పుడు పాఠశాల పరిశుభ్రత సరిగాలేదని, ప్రస్తుతం కిచెన్‌రూమ్‌తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ శౌరీ, సిబ్బందిని అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి చాక్లెట్లు పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో బాలరాజురెడ్డి ఉన్నారు.

గుడిపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, పెద్దఅడిశర్లపల్లి): గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తనిఖీ చేశారు. డాక్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఎక్కువ మంది సిబ్బంది సెలవులో ఉండడంపై వారి సెలవు చీటీలను తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవలను డాక్టర్ రాజేష్‌ను అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత ఉన్న మహిళలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, పౌష్టికాహారలోపం కారణమని వైద్యులు తెలిపారు. దీంతో మహిళల్లో పౌష్టికాహారలోపంపై అవగాహన కల్పించేందుకు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో పద్మ, తహసీల్దార్ మధుహాసిని, తదితరులు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి



వాగుపై బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

» ఎస్పీ శరత్‌చంద్ర పవార్

» అమ్మనబోలు మూసీవాగు వద్ద పోలీస్ పికెట్

నార్కట్‌పల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కుపాదం మోపాలనీ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ స్థానిక పోలీసులను ఆదేశించారు. ఇసుక రవాణాదారులతో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం మండలంలోని అమ్మనబోలు మూసీ వాగును ఆయన పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా సమాచారంతో వెళ్లిన రెవెన్యూ సిబ్బంది కళ్లుగప్పి ట్రాక్టర్లతో పరారైన ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎస్పీ మూసీ వాగును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యథేచ్ఛగా ఇసుక అక్రమరవాణా చేస్తున్న వారిని ఉపేక్షించవద్దన్నారు. జిల్లా సరిహద్దుకు వచ్చే బ్రిడ్జి ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్రిడ్జి మీదుగా వెళ్లే వాహనాల వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ అవసరాలకు ఇసుక రవాణాచేసే వాహనాలను సంబంధిత అధికారుల అనుమతి ఉంటే అనుమతించాలని ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీ శివరాంరెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతి, తదితరులు ఉన్నారు.


నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నల్లగొండ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌నుంచి బయలుదేరి 10 గంటలకు కనగల్ చేరుకొని అక్కడ నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీని ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్, మహీంద్రా యూనివర్సిటీ సహకారంతో చేస్తున్న గ్లకోమా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. తదనంతరం కనగల్ కస్తుర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్నం 1గంటకు అక్కడిని బయలుదేరి 1.15గంటలకు నల్లగొండ పట్టణానికి చేరుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు నల్లగొండ నుంచి బయలుదేరి రాత్రి 7గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

నెరవేరనున్న సొంతింటి కల

తుమ్మడంలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం


ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసిన అధికారులు



ముగ్గుపోస్తున్న పంచాయతీ కార్యదర్శి

నిడమనూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండలంలోని తుమ్మడం గ్రామంలో మంగళవారం అధికారులు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన పెదమాము అనిత, జూలూరి వెంకటరమణ అనే ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోశారు. ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేసి జియో ట్యాగింగ్ ద్వారా లబ్ధిదారుల ఫొటోలను అధికారులు అనుసంధానం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను ఆహ్వానించలేదు. కేవలం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారుల సమక్షంలో ఇళ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి గంగుల లింగయ్య శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాల అమలుకోసం మండలంలోని తుమ్మడం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపికచేసి సంక్షేమ పథకాల అమలుకోసం లబ్ధిదారులను గుర్తించారు. గ్రామంలో తొలుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకోసం 370 మంది లబ్ధిదారులను గుర్తించి ప్రజాపాలన సమావేశంలో ప్రొసిడింగ్ పత్రాలు కూడా అందించారు. కానీ లబ్ధిదారుల సంఖ్యను 260కి కుదించారు. అందులో కూడా గుడిసెల్లో నివాసం ఉంటూ సొంత స్థలం ఉన్న వారికి మొదట ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మండలంలో పేద ప్రజలు ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం కోసం 12ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలని భావించినప్పటికీ నియోజకవర్గంలో ఒక్క ఇంటి నిర్మాణం కూడా జరగలేదు. ఎట్టకేలకు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పేదోవారి సొంతింటి కల సాకారం అవుతుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటి ఎద్దడి రానీయవద్దు




సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

కేతేపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ని గ్రామాల్లో కృష్ణానది నుంచి నీటి సరఫరా జరుగుతోంది? ఎన్ని గ్రామాల్లో బోర్ల నీరందుతోంది? తదితర విషయాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితి ఉందా? అని ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ వేసవి నాలుగు నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి ఎద్దడి ఏర్పడితే అందుబాటులో ఉండే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట కలెక్టర్ అనుమతితో బోర్లు వేయిస్తామన్నారు. ఈజీఎస్ నిర్వహించే నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్, షేడ్‌నెట్‌లు ఏర్పాటుచేసే పనులు వేగవంతం కావాలని ఆదేశించారు. ఉపాధి కూలీలు 100కు తగ్గకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఎంపీవో నాగలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, ఏపీవో సురేందర్, కృష్ణానీటి గ్రిడ్ ఏఈ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మహిళా ఉద్యోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు మురళి

నల్లగొండ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నిజ జీవితంలో ఉరుకులు పరుగులతో ఉండే మహిళా ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం టీఎన్జీవోస్ భవన్‌లో వైద్యశాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్యశిబిరం నిర్వహణకు సహకరించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 6, 7న నిర్వహించే క్రీడా పోటీల్లో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, గైనకాలజిస్టు వసంత కుమారి, రాజేశ్వరి, విశ్వజ్యోతి, అంకాలజిస్టు సందీప్‌గౌడ్, ఫిజీషియన్ విఠల్, ఆర్థో వెంకట్ రెడ్డి, కార్డియాలజిస్ట్ ధరణిధర్, పల్మనాలజిస్ట్ రవిప్రసాద్ తదితరులు వైద్య శిబిరంలో మహిళా ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నేతలు రమ్య సుధా, కమల, సునీత, సుమలత, విజయలక్ష్మి, స్వప్న, సుజాత, గీతాంజలి, శైలజ, జయసుధ, వంగూరు విజయ్ కృష్ణ, డీఐ రాజు, జయరావు, కే.లక్ష్మయ్య, ప్రదీప్, దశరథ, అజీముద్దీన్, వెంకట్‌రెడ్డి, రణదీప్, పాల్గొన్నారు.

కమిషనర్ యూసుఫ్..
ఎంత బరువైనా ఉఫ్

» జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ ఎంపిక

» స్నాచ్ విభాగంలో రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి

• 6లో

వటపత్రశాయికి వరహాల లాలీ



విద్యుద్దీపాల వెలుగులో యాదగిరికొండ ప్రాంతం



● చిన్నికృష్ణుడి అలంకారంలో పంచనృసింహుడు

యాదగిరిగుట్ట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహుడు మంగళవారం వటపత్రశాయిగా దర్శనమిచ్చాడు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన మంగళవారం స్వామి వారిని అర్చకులు బాలకృష్ణుడిగా అలంకరించి మండపంలో అధిష్టింపజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణుడి అవతారంలో ప్రదర్శించిన బాల్యచేష్టల లీలామహత్యాలను భక్తులకు అర్చకులు వివరించారు. అంతకుముందు పట్టు పీతాంబరాలు, బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలతో అలంకరించి వటపత్రంపై శయనించిన చిన్నికృష్ణుడిని పుష్పాలంకృతమైన పల్లకిలో భక్తుల జయజయ ధ్వానాల మధ్య తిరుమాడవీధుల్లో ఊరేగించారు. రుత్వికులు, అర్చకులు, వేద పండితులు పారాయణాలు, వేదపఠనాలతో మంగళవాయిద్యాల మధ్య స్వామి వారి అలంకార సేవను ఆలయ ఉత్సవ మండప వేదికపై అధిష్టింప చేసి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, రుత్వికులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు సేవను తిరువీధిలో భుజస్కంధాలపై మోయగా సేవ ఎదుట సిరి(భువనగిరి) నాట్యమండలి కోలాటం, కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, గజ్వేల్లి రమేష్‌బాబు, రఘు, జూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకులు నాగుల మహేష్‌గౌడ్, దీరావత్ రామరావునాయక్, రాజన్‌బాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాకేష్‌రెడ్డి, ముద్దసాని నరేష్, వేముల వెంకటేశ్ పాల్గొన్నారు.

హోమ పూజలు

విశ్వశాంతి.. లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆలయ ఉత్తర తిరువీధిలోని యజ్ఞశాలలో హోమం జరిపారు. రుత్వికులతో శ్రీమద్భాగవతం, రామాయణ, పంచసూక్తాలను పారాయణం చేశారు. వేద పండితులు చతుర్వేద పారాయణం జరిపి లోకశాంతికి భగవంతుడి అనుగ్రహం కోసం వైదిక ప్రార్థన చేశారు.



తిరువీధిలో స్వామి వారికి హంసవాహన సేవ

బ్రహ్మోత్సవాల్లో నేడు

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన బుధవారం ఉదయం వేద పారాయణాలు, మూల మంత్ర జపం, హవనం, శ్రీ కృష్ణాలంకారం(మురళీకృష్ణుడు) సేవ, రాత్రి పొన్న వాహన సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

హంసవాహన సేవల్లో ...

భగవంతుడు తన మనోనేత్రంతో లోకంలోని మంచీచెడులను వేరు చేసే విధానికి ప్రతీకగా నీళ్లను, పాలను వేరు చేసే హంసపై మంగళవారం రాత్రి భక్తజనులకు దర్శనమిచ్చారు. తిరువీధుల్లో చేపట్టిన ఊరేగింపుతో పండిత, పామర జనులకు దర్శన భాగ్యం కల్పించారు. హంస వేద స్వరూపమైనందున, జ్ఞానాత్మకమైన వేద ప్రాముఖ్యం గలది కావడంతో వాహనసేవను ఆగమ శాస్త్ర రీతిలో నిర్వహించారు. దివ్యవేద వైభవాన్ని పరమాత్ముడు భక్తులకు అందజేయుటయే ఈ అలంకారసేవ ప్రత్యేకం.



● అలరిస్తున్న సంగీత సభలు

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధార్మిక, సాహిత్య, సంగీత సభలకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు. దీంతో ఆధ్మాతిక సాంస్కృతిక వైభవం కనిపిస్తోంది. యాదగిరిగుట్టపై స్వయంభువులుగా కొలువైన లక్ష్మీనారసింహుడిని కొలుస్తూ కళాకారుల నృత్యాలు, భజనలు, మంగళవాయిద్యాలు, వైదిక ప్రార్థన, అలంకరణ, వాహన సేవల ప్రవచనాలతో ఆధ్యాత్మిక చింతన భక్తకోటిని పరవశింపజేశాయి. మంగళవారం రాత్రి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ ఆధ్వర్యంలో సినీ నేపథ్యగాయకులు సంగీత విభావరి నిర్వహించారు. అన్నమయ్య, శ్రీరాముడిని స్తుతిస్తూ విభావరి చేపట్టగా పెద్దసంఖ్యలో భక్తులు ఆసక్తిగా ఆలకించారు. ఉదయం ఆరు నుంచి 6.45 గంటల వరకు ప్రారంభమైన శ్రీ రామ భక్త భజన మండలి (రాయగిరి), 6.45 నుంచి 7.30 గంటల వరకు సాయిబాబ సేవా సమితి(రామంతాపూర్) భజనలు, 7.30 నుంచి 8 గంటల వరకు ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యం, 8 నుంచి 8.30 గంటల వరకు అర్చక బృందం వైదిక ప్రార్థన, 8.30 నుంచి 10 గంటల వరకు విజయకుమారాచార్య స్వామి (హైదరాబాద్) నృసింహ అవతార వైభవం, వాహన సేవల ప్రవచనాలు, 10 నుంచి 11.30 గంటల వరకు వేదవతి భాగవతారిణి(ఒంగోలు) సీతారామ కల్యాణం హరికథ గానం, 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు సిరి(భువనగిరి) కూచిపూడి నృత్యం, 12.15నుంచి ఒంటిగంట వరకు సీహెచ్ రఘునందన్(వేములవాడ) భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి.


మాధవపెద్ది సురేష్ ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపిస్తున్న గాయకులు



శిశువిక్రయం కేసులో 10 మంది రిమాండ్


విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మగశిశువు విక్రయం కేసులో 10 మందిని రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట డీఎస్పీ రవి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుమారుడిని డబ్బుల కోసం విక్రయించినట్లు ఆయన తెలిపారు. కేసు వివరాలను డీఎస్పీ రవి మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మీడియా ముందు వెల్లడించారు. సూర్యాపేట మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన ఇంద్రకంటి సతీష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సతీష్, స్వప్న దంపతులకు ముగ్గురు మగ సంతానమే. అయితే వారిది నిరుపేద కుటుంబంకావడంతో బంధువుల సలహా మేరకు మూడోకుమారుడు ఆశ్రిత్(విక్రయించే సమయానికి 3 నెలల బాలుడు)ను హైదరాబాద్‌కు చెందిన ఆవుల సురేందర్, భాగ్యవతి దంపతులకు రూ.4.50.000లకు విక్రయించారు. 15 నెలల తర్వాత చైల్డ్ వెల్ఫేర్ అధికారులు గుర్తించి ఈ నెల 2న రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. విక్రయంలో సహకరించిన హైదరాబాద్‌కు చెందిన మంచాల రేణుక(అంగన్‌వాడీ హెల్పర్), నోముల జంగయ్య(హాస్టల్ వార్డెన్), నెమ్మాది శ్రీరాములు(సామాజిక కార్యకర్త), నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన తల్లిదండ్రుల బంధువు గడ్డపాటి నాగరాజు, సోమపంగు రాధాకృష్ణలపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. వారి నుంచి రూ.4,50,000లు, నాలుగు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో 'ఉపాధి' కూలీ మృతి


మహేష్(ఫైల్‌ఫొటో)

మోతె, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మోతె మండలంలో గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి చెందాడు.ఈ సంఘటన మంగళవారం కూడలి గ్రామంలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కూడలి గ్రామానికి చెందిన నిమ్మరబోయిన మహేష్(32) కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నారు. మంగళవారం ఉదయం ఉపాధి పనులకెళ్లి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. అనంతరం స్థానిక వైద్యుడితో వైద్యం చేయిస్తుండగానే గుండెపోటుతో మృతి చెందాడు. మహేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

అనారోగ్యంతో కింద పడి వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో ఉన్నవ్యక్తి కింద పడి మృతి చెందాడు. నల్లగొండ జిల్లా చిట్యాల ఎస్ఐ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం వట్టిమర్తి గ్రామానికి చెందిన మాదరబోయిన ముత్యాలు(54) కూలీ పనులు చేస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు. ముడు రోజులుగా అనారోగ్య సమస్యలతో నివాసం ఉంటున్నాడు. భార్య లక్ష్మి కూలీపనికి వెళ్ళింది. ముత్యాలు నివాసం పక్కన ఉండే శ్రీశైలం అటుగా వెళ్తుండగా ముత్యాలు కిందపడి తలకు గాయమై మృతి చెంది ఉండటాన్ని గమనించి భార్యకు తెలిపాడు. అనారోగ్య సమస్యలతో కళ్లు తిరిగి కిందపడి మృతి చెందాడని భార్య లక్ష్మి ఫిర్యాదు చేసిందని, కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.3.5 లక్షలిస్తే ఎకరా భూమి

- ● తిరుమలగిరి(సాగర్) మండల అటవీ భూములు పట్టా చేయిస్తామని మోసం
- ● మిర్యాలగూడలో 100 మందికి పైగా టోకరా

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నకిలీపాస్‌పుస్తకాలు కలకలకం రేపాయి డబ్బులు ఇస్తే అటవీ భూములపై పట్టా పాస్‌బుక్‌లు ఇప్పిస్తామని దళారీ ముఠా పలువురిని మోసం చేసింది. ఎకరానికి రూ.3.5 లక్షల చొప్పున మిర్యాలగూడకు చెందిన వ్యక్తితో డీల్ కుదుర్చుకుని 4.27 ఎకరాలకు ఇచ్చిన పాస్‌బుక్ నకిలీదని తేలడంతో దందా విషయం వెలుగుచూసింది. ఇటీవల పైలెట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి(సాగర్) మండలంలో చేపట్టిన సర్వే ఆధారంగా దోపిడీకి దళారీ ముఠా పథక రచన చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

మిర్యాలగూడ డివిజన్‌లో దామరచర్ల, అడవిదేవులపల్లి, త్రిపురారం, తిరుమలగిరి(సాగర్), పెద్దవూర మండలాల్లో అటవీభూములు విస్తరించి ఉన్నాయి. ఏళ్ల తరబడి అటవీ భూములను సాగు చేసుకుంటున్న రైతులు ఆయా భూములపై పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. అటవీ భూముల సర్వేకు ప్రభుత్వం డివిజన్ పరిధిలోని తిరుమలగిరి(సాగర్)ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంది. డివిజన్‌లోని సర్వేయర్లందరినీ అక్కడే మోహరించి సర్వే పూర్తిచేసింది. అర్హులైన రైతుల జాబితాను రూపొందించి అన్నిగ్రామాల వారికి పాస్‌పుస్తకాలు సీఎం నుంచి ఒకేసారి పంపిణీ చేసేందుకు అధికారులు పాస్‌పుస్తకాల ముద్రణ పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. తమకు తెలిసిన అధికారులు ఉన్నారని, డబ్బులిస్తే ఆ భూములపై పట్టాలు ఇప్పిస్తామని గిరిజన తెగకు చెందిన కొందరు దళారుల ముఠా ఆశ చూపెట్టి పట్టణానికి చెందిన పలువురు నుంచి రూ.వేలల్లో డబ్బులు వసూలు చేసింది. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల యజమానికి ఇలాగే 10 ఎకరాల అటవీ భూమికి పట్టా ఇప్పించగా దానిని ఏడాది నుంచి కూరగాయల సాగు చేసుకుంటున్నట్లు చెబుతూ దళారులు బాధితులతో చెప్పినట్లు తెలుస్తోంది. చాలాకాలం నుంచి ముఠా సభ్యులు ఈ రకమైన మోసానికి పాల్పడుతన్నట్లు అనుమానిస్తున్నారు.


తెలంగాణ ప్రభుత్వము
వ్యవసాయభూమివివరములు తేది:25.04.2018
T28300161H38

ముఠా సభ్యులు ఇచ్చిన నకిలీ పాస్‌పుస్తకం

● బయటకు పొక్కిందిలా

మిర్యాలగూడ పట్టణానికి మెడికల్ వ్యాపారికి అటవీభూమికి పట్టాల ఇప్పిస్తామని చెప్పే ముఠాతో పరిచయం ఏర్పడింది. తిరుమలగిరి(సాగర్) మండలం నెల్లికల్ ప్రాంతంలో ఎకరాకు రూ.3.5 లక్షలు చెల్లిస్తే నాలుగు ఎకరాలకు పట్టా ఇప్పిస్తానని నమ్మబలికాడు. ముందుగా రూ.35 వేలు చెల్లిస్తే పాస్‌బుక్ తెప్పించి ఇస్తానని తొందరపెట్టాడు. దీంతో స్థానిక హౌజింగ్‌బోర్డుకు చెందిన ముఠా సభ్యుడికి రూ.35వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించినట్లు సమాచారం. ఐదు రోజుల కిందట 4.27 ఎకరాల పాస్‌బుక్ తెచ్చిఇవ్వడంతో ఆన్‌లైన్‌లో సర్వే నెంబరుతో చెక్ చేశాడు. అయినప్పటికీ కనిపించకపోవడంతో నకిలీ పాస్‌బుక్‌గా గుర్తించి మోసపోయినట్లు నిర్ధారించుకున్నాడు. ఈ విషయాన్ని ఇతరుల వద్ద చెప్పి వాపోవడంతో నకిలీ పాస్‌బుక్‌ల దందా కొనసాగుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇలాంటి వ్యాపారులు సూమారు 100 మంది వరకు నకిలీ పాస్‌పుస్తకాల ముఠా చేతిలో మోసపోయినట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తును వేగవంతం చేసినట్లు సమాచారం.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి


జానయ్య(ఫైల్)

వేములపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా వేములపల్లి మండలకేంద్రంలో మంగళవారం కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలకేంద్రానికి చెందిన పుట్టల జానయ్య(84) మంగళవారం ఉదయం వృద్ధాప్యం పింఛన్ తీసుకునేందుకు నార్కట్‌పల్లి- అద్దంకి రహదారి వెంట నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇదే సమయంలో మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయపడిన జానయ్యను 108 అంబులెన్స్ ద్వారా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. జానయ్య కుమారుడు సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

కుమారుడి పెళ్లి పత్రికలు పంచేందుకు వెళ్తూ


వెంకయ్య(ఫైల్)

వలిగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కుమారుడి పెళ్లిపత్రికలు బంధువులకు ఇవ్వడానికి మంగళవారం బైక్‌పై వెళ్తుండగా టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాలప్రకారం మండలంలోని అర్రూర్ గ్రామానికి చెందిన బోగారం వెంకయ్య(60) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్య యాదమ్మ, కుమారులు రాజు, శేఖర్ ఉన్నారు. చిన్నకుమారుడు శేఖర్ వివాహం ఈ నెల 9 జరగనుంది. ఈ నేపథ్యంలో పెళ్లిపత్రికలు బంధువులకు ఇవ్వడానికి సోదరుడి కుమారుడి రామ్‌దాస్‌తో కలిసి బైక్‌పై వెళ్తున్నాడు. రామ్‌దాస్ బైక్ నడుపుతుండగా వెనక వెంకయ్య కూర్చున్నాడు. నాగారం సమీపంలో వెనుక నుంచి టిప్పర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వాహనం నడుపుతున్న రామ్‌దాస్‌కు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రామ్‌దాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో అగ్నిప్రమాదం


అగ్ని ప్రమాదాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ ఉపేందర్ యాదవ్

మోటకొండూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. ఎస్ఐ ఉపేందర్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ప్రీమియర్ కంపెనీ పక్కన రైతులు తమ పొలంలోని గడ్డిని తగల పెట్టారు. అది కాస్తా కంపెనీలోకి వ్యాప్తించడంతో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన కంపెనీ సిబ్బంది ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్‌సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

భళా శ్రీనివాసాచారి!

- 18 మిల్లీమీటర్ల ఎత్తు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ
- 600 మిల్లీగ్రాముల బంగారం వినియోగం
- ఏడు గంటలు శ్రమించి తయారు చేసిన స్వర్ణకారుడు శ్రీనివాసాచారి



(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)

దేశంలో క్రికెట్‌కు అభిమానులు కోకొల్లలు. నిరంతరం జరిగే టీ20, వన్డే, టెస్ట్ మ్యాచ్‌లను వీక్షిస్తూ ఉత్కంఠకు గురయ్యే అభిమానులు తాజాగా కొనసాగుతున్న ఐసీసీ చాంపియన్ ట్రోఫీ-2025లో మునిగితేలుతున్నారు. పైగా ఎనిమిది దేశాలు పాల్గొంటున్న టీమిండియా సెమీస్‌కు చేరడంతో ట్రోఫీపై వారిలో మరింత ఆసక్తిని పెంచుతోంది. తమ జట్టు చాంపియన్‌గా నిలవాలని ప్రతీ క్రికెట్ అభిమాని కోరుకుంటాడు. ఇందుకోసం పలువురు పూజలు చేయడం, అభిమానుల ఫొటోలు ఉన్న టీషర్ట్‌ను ధరించడం, సెల్‌ఫోన్స్ డీపీగా పెట్టుకోవడం తదితర రూపాల్లో అభిమానాన్ని ప్రదర్శిస్తుంటారు. కానీ యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణానికి చెందిన స్వర్ణకారుడైన క్రికెట్ అభిమాని చొల్లేటి శ్రీనివాసాచారి బంగారు అభిమానాన్ని చాటుతున్నాడు. 600 మిల్లీగ్రాముల బంగారంతో 18 మిల్లీమీటర్ల ఎత్తుతో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 రూపొందించాడు. ఇందుకు సుమారు రూ.5160 వ్యయం కాగా, ఏడు గంటలపాటు ఏకాగ్రతతో శ్రమించినట్టు తెలిపారు.




అతి చిన్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ

గతంలోనూ బంగారం, వెండితో ఏకంగా క్రికెట్ మైదానంతో పాటు బ్యాట్లు, వికెట్స్, బంతులు రూపొందించి అందరితో శభాష్ అనిపించుకున్నాడు. టీమ్ ఇండియా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 సాధించిన వెంటనే తాను రూపొందించిన చిన్ని ట్రోఫీని బీసీసీఐకి బహుమతిగా పంపుతానని అంటున్నాడు.

యూసుఫ్.. ఎంత బరువైనా ఉఫ్

» జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు యూసుఫ్ ఎంపిక » స్నాచ్ విభాగంలో రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మునిసిపల్ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ వెయిట్‌లిఫ్టింగ్‌లో ముందుకెళ్తున్నారు. ఈ నెలలో నిర్వహించే జాతీయ సర్వీసెస్ టోర్నమెంట్‌కు రాష్ట్రం నుంచి స్నాచ్ విభాగంలో ఎంపికయ్యారు. జన్మభూమికి పేరుతేవాలని నిత్యం తలపోస్తారు. అతితక్కువ సమయంలో కఠోరశ్రమతో వెయిట్‌లిఫ్టింగ్‌లో పట్టుసాధించారు. ఇటు కమిషనర్‌గా బాధ్యతలను, అటు బరువులెత్తే క్రీడల్లోనూ విజయాల కోసం తపిస్తుంటారు. ఆయన జీవిత ప్రయాణంపై ప్రత్యేక కథనం....

- (ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

చిన్నప్పటి నుంచి శారీరక వ్యాయామాలపై ఆసక్తి కలిగిన యూసూఫ్ జిమ్‌లకు వెళ్లేవారు. డంబుల్స్, బాడీబిల్డింగ్ తదితర వాటిల్లో తర్ఫీదు పొందుతూవచ్చారు. బాడీబిల్డర్ ఏఆర్ రాయ్ వద్ద కొంతకాలం శిక్షణ పొందారు. క్రమంగా ఆటల వైపు దృష్టి సారించి ఫుట్‌బాల్, స్విమింగ్ క్రీడల్లో పాల్గొంటూనే వెయిట్‌లిఫ్టింగ్‌పై పూర్తిస్థాయి దృష్టి సారించారు. ఆల్‌ఇండియా సర్వీసెస్ జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎన్నికయ్యారు. మరోవైపు 1995లో సెక్రటేరియట్‌లో సాధారణ ఉద్యోగిగా బాధ్యతలు స్వీకరించి చిత్తశుద్ధితో విధులను నిర్వర్తించి బెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా నాటి సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నేడు గ్రేడ్‌వన్ వన్ మిర్యాలగూడ మునిసిపాలిటీ స్పెషల్ గ్రేడ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



ఛత్తీస్‌ఘడ్ టోర్నమెంట్‌లో ప్రదర్శన ఇస్తున్న ఎండీ యూసుఫ్

2011 నుంచి ప్రతిఏటా పోటీల్లో పాల్గొంటూ..

ప్రతిఏటా వివిధ రాష్ట్రాల్లో జరిగే ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌లో యూసుఫ్ పాల్గొంటున్నారు. 2011 నుంచి చత్తీస్‌ఘడ్, పూణె, హర్యాణాతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన టోర్నమెంట్‌లలో పాల్గొన్నారు. 2022-23లో ఢిల్లీలో జరిగి టోర్నమెంట్‌కు హాజరయ్యారు. 2023-24లో ఎన్నికల కారణంగా పాల్గొనలేకపోయారు.

ఈ నెలలో జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక

ఈ నెలలో నిర్వహించే జాతీయస్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి ఎంపికయ్యారు. 79కిలోల విభాగంలో 13జిల్లాల నుంచి వెయిట్‌లిఫ్టింగ్‌లో పోటీపడగా స్నాచ్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచారు.

టైపిస్ట్‌గా మొదలైన జీవితం

ఎంఏ ఎకనామిక్స్, ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన ఆయన 1995లో సెక్రటేరియట్‌లో టైపిస్ట్‌గా విధుల్లో చేరారు. అనంతరం వివిధ హోదాల్లో పనిచేసి 2001లో గ్రేడ్ వన్ మునిసిప ల్ కమిషనర్‌గా మిర్యాలగూడకు వచ్చారు.2023లో స్పెషల్ గ్రే డ్ కమిషనర్‌గా పదోన్నతి పొంది ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఉత్తమ ఉద్యోగిగా అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

దేశం కోసం ఆడాలన్నదే కోరిక



అంతర్జాతీయ వేదికపై దేశం తరుపున ఆడాలనేది నా బలమైన కోరిక. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలి. దేహదారుడ్యంతో పాటు ఆలోచనాశక్తి బాగా పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉంటేనే చురుకైన ఆలోచనలు చేయగలం. క్రీడల వైపు పిల్లలను ప్రోత్సహించే తల్లిదండ్రులు కరువవుతున్నారు. ఎటువంటి రిజర్వేషన్లు లేకుండా కేవలం ప్రతిభాపాటవాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగే అవకాశం క్రీడల్లోనే ఉంటుంది. అందుకే క్రీడలను అమితంగా ఇష్టపడతా.

ఎండీ యూసుఫ్, మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్

తాగునీటి కోసం తండ్లాట

● మిషన్ భగీరథ నీటి సరఫరా అంతంతే ● శివారు ప్రాంతాలకు అందని తాగునీరు ● పలుచోట్ల 15రోజులకోసారి మాత్రమే నీటి సరఫరా ● అడుగంటిన భూగర్భజలాలతో భవిష్యత్ కష్టమే? ● బిందెలతో రోడ్డెక్కుతున్న మహిళలు

(5వపేజీ తరువాయి)

30 లక్షలతో లాస్ట్ కౌన్సిల్ ఆమోదించింది. ఇటీవల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో మునిసిపాల్టీకి సంబంధించి నీటి ఎద్దడిపై కలెక్టర్ తేజస్‌నందాలాల్‌పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కాలేదని అధికారులు పేర్కొంటున్నా రు. ఇదిలా ఉండగా పట్టణంలోని సుమారు 14 వార్డుల లో నీటి ఎద్దడి ఉంది. ముఖ్యంగా పీర్లచావిడి సెంటర్, లింగగిరి రోడ్డు, రామిశెట్టి బ్రహ్మం వీధి, తిలక్ నగర్, హరిజనవాడ, దళితవాడ, ప్రాంతాల్లోనూ నీటి ఎద్దడి ఉండగా ఈ ఏడాది నీటి ఎద్దడి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక పైప్‌లైన్ వేయాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణంలో సుమారు 10వేల కుటుంబాలు ఉండగా ముఖ్యంగా మిషన్ భగీరథ నీరు మాత్రం 4వేల కుటుంబాలకు కూడా సరఫరా కావడంలేదు. గోవిందాపురంలోని మిషన్ భగీరథ ట్యాంక్ అలంకార ప్రాయంగానే మిగిలింది. ట్యాంక్ నిర్మాణం చేసి నాలుగేళ్లు గడస్తున్నా ఒక్కసారి కూడా ట్యాంక్ నిండిన దాఖలాల్లేవు. రూ.కోటితో నిర్మించిన ఈ ట్యాంక్ ప్రారంభం కాక ముందే లీకేజీ అయింది. దీంతో పవర్ బోర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

15 రోజులకోసారి నీటి సరఫరా

తిరుమలగిరి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మునిసిపల్ కేంద్రంలోని 3, 4, 6, 14, 15 వార్డుల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. 15రోజులకు ఒకసారి నీళ్లు రావడంతో ఆయా వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటికొరతతో చుట్టుపక్కల ఇళ్లలో, బోర్లు ఉన్న వారి ఇళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. మరికొందరు వ్యవసాయ బావుల వద్దకు వెళ్తున్నారు. సుమారు రెండు నెలలుగా తీవ్రనీటి సమస్యతో బాధపడుతున్నా, ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, ప్రజలు వాపోతున్నారు.

తగ్గిన మిషన్ భగీరథ నీళ్లు

తిరుమలగిరి మునిసిపాలటీ పరిధికి రావాల్సిన నీళ్లు కొన్ని రోజులుగా రావాల్సిన నీళ్లకంటే తక్కువ వస్తున్నట్లు మునిసిపనల్ అధికారులు చెబుతున్నారు. తిరుమలగిరికి 3.29 ఎంఎల్‌డీ నీళ్ల డిమాండ్ ఉన్నా, సుమారు 2 నుంచి 2.5 ఎంఎల్‌డీ నీళ్లు సరఫరా అవుతున్నట్లు మునిసిపల్ అధికారులు చెబుతున్నారు. దీంతో ఇళ్లకు సరఫరా చేయడానికి నీళ్లు సరిపోవడం లేదని పేర్కొంటున్నారు. బోర్లు 23 ఉన్నాయని, మూడు మాత్రమే పనిచేయడం లేదని, కొన్ని బోర్లలో నీళ్లు తగ్గాయని, చేతిబోపంపులు 18 ఉండగా, 13 పనిచేస్తున్నాయని మునిసిపల్ అధికారులు తెలిపారు. వారానికోసారి ట్యాంకర్ పంపిస్తున్నారని, ఒక్కో ఇంటికి ఐదారు బిందెల నీరే పోస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.



సూర్యాపేట మునిసిపాలిటీ ఎదుట ధర్నా చేస్తున్న 5వ వార్డు మహిళలు

తాగునీటి కటకట తప్పేలా లేదు

సూర్యాపేటటౌన్: ప్రస్తుతం వేసవి కాలంలో సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు తప్పేలా లేవు. తరుచూ మిషన్‌భగీరథ పైపులు ధ్వంసంకావడంతో సూర్యాపేటలో నీటి ఎద్దడి నెలకొంది. వేసవి కాలం కావడంతో భూగర్భజలాలు అడుగంటి నీటికొరత ఏర్పడుతుంది. దీంతో తాగునీటి కోసం అనేక మంది అల్లాడిపోతున్నారు. పట్టణంలో ట్యాంకర్లు కూడా సరిపాడా లేవు. మున్సిపాలిటీ కింద ఏడు ట్యాంకర్లు మాత్రమే ఉన్నాయి. సూర్యాపేట నియోజకవర్గంలో ఎక్కువ భాగం మిర్యాలగూడ మండలం అవంతిపురం నుండి నీటిని సరఫరా చేస్తారు. అడవిదేవులపల్లి రిజర్వాయర్ నుంచి అవంతిపురంనకు మంచినీరు చేరుకుంటుంది. అవంతిపురం నుంచి సూర్యాపేట మండలం ఇమాంపేట ఫిల్టర్ బెడ్‌కు చేరుకొని అక్కడ నీటిని శుభ్రం చేసి సూర్యాపేట పట్టణానికి సరఫరా చేస్తారు. నెలకోసారి పైపులు లీకేజీ కావడంతో సూర్యాపేట నియోజకవర్గంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది.

తాగు నీటి కోసం మహిళలు ఆందోళన...

గత నెలలో తాగునీటికోసం మునిసిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు దురాజ్‌పల్లి సమీప కాలనీల ప్రజలు మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సూర్యాపేట మునిసిపాలిటీలో 48 వార్డులు ఉన్నాయి. మొత్తం 35వేల గృహాలు ఉండగా, 1.50లక్షల మంది జనాభా ఉంది. పట్టణంలోని ఇందిరమ్మకాలనీ, చంద్రన్నకుంట, అంబేడ్కర్‌నగర్, మామిళ్లగడ్డ, అన్నాదురైనగర్, హ్యాబర్టన‌గర్ ప్రాంతాల్లో అధిక శాతం ఇళ్లకు బోర్లు లేవు. దీంతో మునిసిపల్ నీటిపైనే ఆధారపడతారు. అయితే ప్రతీ పది రోజులకోసారి నీటి సరఫరా బంద్‌కావడంతో ప్రతీ రోజు నిత్యాసరాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట మునిసిపాలిటీకి ప్రతీరోజు 28 ఎంఎల్‌డీ నీరు అవసరం కాగా, ప్రతీ రోజు 24ఎంఎల్‌డీ నీరు సరఫరా అవుతుంది.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

కోదాడ: నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నామని, ఆందోళన అవసరం ఉండదని మునిసిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. కోదాడ పట్టణంలో 35 వార్డులున్నాయి. కాగా పట్టణ ప్రజల నీటి అవసరాలకోసం 12.50 ఎంఎల్‌డీ నీరు అవసరం ఉంటుంది. కాగా మిషన్ భగీరథ, మున్సిపల్ బావులతో వాటర్ ట్యాంకుల ద్వారా నిత్యం 7.5 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నామని, మిగతా నీటిని అందించేందుకు ట్యాంకర్లను సిద్ధం చేసినట్లు పేర్కొంటున్నారు.

గుట్టలో గొంతెండుతోంది

● గుట్టలో గుక్కెడు నీరులేక ఇబ్బందులు


యాదగిరిగుట్టలో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

యాదగిరిగుట్ట రూరల్: రాష్ట్రంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఉన్న మునిసిపాలిటీలో స్థానిక ప్రజలు, భక్తులు నీటికోసం నానా తంటాలు పడుతున్నారు. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. గుట్టలో ప్రస్తుతం సుమారు 30వేల జనాభా ఉంది. స్వామిని దర్శించుకోవడానికి రోజూ మరో 30వేల నుంచి 35 వేల మంది ఇస్తుంటారు. వీరికి ప్రతినిత్యం ఒక్కొక్కరికి అన్ని అవసరాలను కలిపి కనీసం 100 లీటర్ల చొప్పున నీరు అవసరం ఉంటుంది. కానీ సరిపడా నీరులేక ఇబ్బందిపడుతున్నారు. పట్టణంలో ప్రస్తుతం 16 ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తున్నా ఎటూ సరిపోవడం లేదు. వీటికి తోడు 46బోరు బావులు ఉండగా మరో రెండు అద్దెబోర్లు ఉన్నాయి. అలాగే హైదరాబాద్ శామీర్‌పేట నుంచి ప్రతీరోజు 30లక్షల లీటర్ల నీరు సరిగా రావడంలేదు. ఇందులో ఒక రోజుకు 1.5లీటర్లు (ఎంఎల్‌డీ) నీరు మాత్రమే రోజుకు రావడం, అద్దె బోర్లతో మరో 5లక్షల లీటర్లు కలిపి సుమారు 2ఎంఎల్‌డీ నీరు సరఫర అవుతోంది. దీంతో సమస్య జఠిలంగా మారింది. పాతగుట్ట, 9, 10, 12 వార్డులు, గాంధీనగర్ ప్రాంతాలకు ఇప్పటి వరకు మిషన్‌భగీరథ నీరు నామ మాత్రంగానే వస్తోంది. దీంతో పైన చెప్పిన విధంగా వచ్చిన నీటిని ఒకచోట సేకరించి రోజు విడిచి రోజు ప్రజలకు అందిస్తున్నారు. ఒకవేళ పైపులు లీకేజీ అయితే వాటికి మరమతులు చేయడానికి నాలుగు రోజుల సమయం పడుతోంది.

మూడు రోజులకోసారి నీరు



9వ వార్డులో నీరు మూడు రోజులకోసారి వస్తోంది. ప్రధానంగా మా వార్డులో ఎక్కువ శాతం దివ్యాంగులు ఉంటారు. నీరు రాకపోతే వారి పరిస్థితి వర్ణనాతీతం. వెంటనే సరిపడా నీటి సరఫరా చేయాలి.

కానుగంటి రాంచందర్, స్థానికుడు, 9వ వార్డు

ఇబ్బందుల్లేకుండా చూస్తాం



పట్టణంలో ప్రజలు, భక్తులకు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం. అసవరమైతే మునిసిపల్ ట్యాంకర్లు, అవసరమయితే మరిన్ని బోర్లు అద్దెకు తీసుకొని వాటి ద్వారా నీరు అందిస్తాం.

అజయ్‌కుమార్ రెడ్డి, కమిషనర్, యాదగిరిగుట్ట

అసౌకర్యం కలుగకుండా నీటి సరఫరా

మోత్కూరు: మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలో వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా మునిసిపల్ అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మోత్కూరు మునిసిపాలిటీలో సుమారు 21వేల జనాభా ఉంది. మునిసిపాలిటీలో 12 వార్డులు, 4,984 గృహాలు, 35 ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి. మోత్కూరు మునిసిపాలిటీకి 3.2ఎంఎల్‌డీ నీటి సరఫరా కావాల్సి ఉండగా ప్రస్తుతం 1.93 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతోందని అధికారులు చెబుతున్నారు. మిగతా నీటిని మునిసిపల్ బోర్ల ద్వారా అందిస్తున్నారు. మునిసిపాలిటీలో 23 ఓవర్ హెడ్ ట్యాంకులు ఉండగా మిషన్ భగీరథ నీటిని ఆ ట్యాంకులకు నింపి సరఫరా చేస్తున్నారు. సుమారు 4 వేల నల్లాలు ఉన్నాయి. మునిసిపాలిటీ పరిధిలో 74 మునిసిపల్ బోర్లు ఉన్నాయి. మునిసిపాలిటీకి రెండు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఇప్పటికైతే ట్యాంకర్లు చెట్లకు నీరు పట్టడం, రోడ్డు క్యూరింగ్ తదితర పనులకు వాడుతున్నారు. ఏ వార్డులోనైనా నీటి ఎద్దడి ఉందని చెబితే ట్యాంకర్ ద్వారా నీళ్లు పంపిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏ వార్డులోనూ నీటి ఎద్దడి లేదన్నారు.

ఎండిన చెరువులు...కుంటలు

● పడిపోతున్న భూగర్భజలాలు ● ఒట్టిపోతున్న బోరు బావులు


ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

చౌటుప్పల్ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపాలిటీలోని కాలనీల్లో తాగునీటి సమస్య రోజు రోజుకూ విస్తరిస్తుంది. రెండున్నరేళ్లుగా అనావృష్టి పరిస్థితులు నెలకొనడంతో భూగర్భజలాలు పడిపోతుండడంతో బోరుబావులు అంచెలంచెలుగా ఒట్టిపోతున్నాయి. మునిసిపాలిటీలో 2011 జనాభా లెక్కల ప్రకారం 31, 202 మంది ఉండగా, అందులో 15,710 మంది పురుషులు, 15,492 మంది స్త్రీలు ఉన్నారు. కానీ నేడు పట్టణంలో సుమారు 80వేలనుంచి లక్ష జనాభా వరకు ఉంటుండగా, ప్రతీరోజు 10 నుంచి 15 వేల మంది వివిధ పనుల నిమిత్తం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చి వెళుతుంటారు.

బహుళ అంతస్తులు ఉన్న ప్రాంతాల్లోనే..

బహుళ అంతస్తులు ఉన్న పట్టణంలోని హనుమాన్‌నగర్, రత్నానగర్, సుందరయ్య నగర్, యాసిన్ నగర్ ప్రాంతాల్లోనే నీటి సమస్య తీవ్రంగా నెలకొంది. ఒక్కో ఇంట్లో 5 నుంచి 20 కుటుంబాలకు చెందిన వ్యక్తులు అద్దెకు ఉంటున్నారు. దీంతో నీటి వాడకం విపరీతంగా పెరిగిపోవడంతో నీటి సమస్య పెరిగిపోయింది. ఇళ్లలోని బోరు బావులు సైతం ఎండిపోవడంతో వాడకం నీటికి కటకట ఏర్పడింది. నీటి సమస్యతో అద్దె కుటుంబాలు ఇతర ప్రాంతాలకు మకాం మార్చుతుండడంతో ఇంటి యజమానుల్లో ఆందోళన మొదలైంది.

కాలనీల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా



నీటి సమస్య ఉన్న పట్టణంలోని కాలనీల్లో ప్రతీ రోజు నాలుగు ట్యాంకర్లతో 30ట్రిప్పుల నీటిని సరఫరా చేస్తున్నాం. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీరోజు 2.5 ఎంఎల్‌డీ (25 లక్షల లీటర్లు) కృష్ణా వాటర్‌ను మునిసిపాలిటీకి సరఫరా జరుగుతుంది. అనావృష్టి పరిస్థితులతో గత రెండు సంవత్సరాల నుంచి మునిసిపాలిటీలోని చెరువులు, కుంటలు ఎండిపోయాయి. దీంతో భూగర్భ జలాలు పడిపోయి బోరు బావులు ఎండిపోతున్నాయి.

కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కమిషనర్, చౌటుప్పల్

అవసరాలకు అనుగుణంగా తాగునీరు

నేరేడుచర్ల, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నేరేడుచర్ల మునిసిపాలిటీలో తాగునీటి సమస్యలేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో ఎక్కడా నీటి సమస్య లేదు. పట్టణంలో తొమ్మిది ఓవర్ హెడ్ ట్యాంకులు, 23 మోటార్ల ద్వారా, చేతి పంపులు(బోర్లు) 106 ఉన్నాయి. వీటి ద్వారా నీటిని అందిస్తున్నారు. పట్టణంలోని 15 వార్డులలో మొత్తం 14853 మంది ప్రజలు నివసిస్తున్నారు. వీటిలో రాజీవ్‌నగర్, శివాజీనగర్, శాంతినగర్, నర్సయ్యగూడెంలోని ఎస్సీకాలనీ, చింతబండ, ఎన్టీఆర్‌నగర్ ప్రాంతాల్లో అత్యధికంగా పేద వారు ఉండడంతో వారికి నీటి సమస్య లేకుండా ఆయా ప్రాంతాల్లో బోర్లు వేసి మోటార్ల ద్వారా కూడా నీటిని అందిస్తున్నారు.

మానిటరింగ్ అధికారుల నియామకం

ప్రతీ రోజు గంటపాటు నల్లాల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అంతేకాక బోర్లు ఉండడంతో నీరు సమృద్ధిగానే సరిపోతుంది. నీటి సరఫరా సమృద్ధిగా అందుతుందా లేదా అని 15 వార్డులకు 15 మంది పర్యవేక్షణాధికారులను నియమించారు.

నందికొండలో 3 లక్షల లీటర్ల నీరు అవసరం

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ పరిధిలో ఉన్న నందికొండ మునిసిపాలిటీలో కాలనీలకు తాగు నీటి సరఫరాను ఎన్నెస్పీలో ఉన్న నీటి సరఫరా విభాగం నుంచి అందజేస్తారు. సాగర్‌లో హిల్‌కాలనీ, పైలాన్ కాలనీల్లో మొత్తం 16వేల జనాభా ఉంది. రెండు కాలనీల్లో మొత్తం 12వార్డులు ఉన్నాయి. కృష్ణానది నుంచి పైలాన్ కాలనీలో ఏర్పాటు చేసిన ఫిల్టర్‌హౌస్‌కు మోటార్ల ద్వారా నీటిని తరలించి అక్కడ శుద్ధిచేస్తారు. శుద్ధిచేసిన జలాలను ఓవర్ హెడ్ ట్యాంకులకు పంపిస్తారు. ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి పైపులేన్ల ద్వారా ఇంటింటికీ తాగు నీటిని పరఫరా చేస్తారు. రోజుకు 3 లక్షల లీటర్ల తాగు నీరు అవసరమవుతున్నట్లు అధికారులు తెలిపారు. రెండు కాలనీల్లో రోజుకు 3లక్షల లీటర్ల తాగునీటిని అందజేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

శివారు కాలనీలకు తాగునీటి ఎద్దడి

దేవరకొండ: దేవరకొండ మున్సిపాలిటీలో ఎండలు మండుతుండడంతో ఇప్పుడిప్పుడే తాగునీటి సమస్య మొదలైంది. మున్సిపాలిటీలోని 20వార్డులకు రెండు రోజులకు ఒకసారి విడతలవారిగా మిషన్‌భగీరథ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలోని శివారు కాలనీలకు పూర్తిస్థాయిలో సరిపడా తాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేవరకొండ మున్సిపాలిటీలో 20 వార్డులకుగాను 36,480 మంది జనాభా ఉంది. పట్టణానికి ప్రతీరోజు 5.2 ఎంఎల్‌డీ నీరు సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం నాలుగు ఎంఎల్‌డీ నీరు సరఫరా చేస్తున్నారు. 40 లక్షల లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు. పట్టణానికి 50లక్షల లీటర్ల నీరు రోజు విడిచి రోజువారీగా సరఫరా చేయాల్సి ఉంది.

తరుచూ సాంకేతిక సమస్యలు

దేవరకొండ పట్టణానికి నసర్లపల్లి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి మిషన్‌భగీరథ నీటిని సరఫరా చేస్తున్నారు. విద్యుత్ సమస్య పైపులు తరుచూ ధ్వంసమవుతుండడంతో మూడు నాలుగు రోజులు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రన్నకాలనీ, జంగాలకాలనీ, తాటికోలు రోడ్డు, సంజయ్‌కాలనీ, గాంధీనగర్, ముత్యాలమ్మవీధి శివారు కాలనీలకు అరకొరగా కృష్ణానీరు సరఫరా అవుతున్నాయని కాలనీవాసులు తెలుపుతున్నారు. పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని అధికారులను కోరుతున్నారు. కృష్ణాజలాలు సరఫరా అవుతున్నప్పటికీ సరిపడడంలేదని, దీంతో బోరునీరు తాగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తీవ్రమవుతున్న తాగునీటి సమస్య

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలో జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో శివారు కాలనీలతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాలను తాగునీటి సమస్య వేధిస్తూనే ఉంది. పట్టణ సమీపంలోని అవంతీపురం మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా 10 మిలియన్ లీటర్ల నీరు సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం ఆరు మిలియన్ లీటర్లు మాత్రమే సరఫరా అవుతోండగా, పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉంది. త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి కృష్ణా రిజర్వాయర్ నుంచి మంచినీటి పథకం-1 ద్వారా ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోండగా మరో పథకానికి పనులు ప్రారంభించారు అధికారులు. రూ.93.40 కోట్లతో మరో తాగు నీటి పథకం రూపొందింది. అమృత్ పథకం నిధులతో చేపట్టిన తాగునీటి పథకం-2 పనులను అధికారులు ఇటీవల ప్రారంభించారు. కృష్ణా మంచినీటి పథకం-1 పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఉండగా, తాజాగా ప్రారంభించిన రెండో పథకం 20 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మిర్యాలగూడలోని ప్రకాష్‌నగర్, తాళ్లగడ్డ, రవీంద్రనగర్ తదితర ప్రాంతాలకు తాగు నీరు సరఫరా కావడం లేదని ఆయా కాలనీల ప్రజలు తరచూ మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి



పట్టణంలోని శివారు ప్రాంతాల్లో నీటి కొరత తీవ్రంగా ఉంది. బిందెడు తాగు నీటికోసం మహిళలు చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. తాగు నీటి సమస్యను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నా పట్టించుకోవడంలేదు.

డబ్బీకార్ మల్లేష్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

● *భువనగిరి విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ కె.మౌనిక*

● *టెక్ ఫెస్ట్-2025లో స్టేట్ లెవల్‌కు ఎంపికైన నల్లగొండ పాలిటెక్నిక్ విద్యార్థుల ఈవీ ప్రాజెక్టు*

యాదగిరిగుట్ట రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయాలని భువనగిరి విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు, సంస్కృతిక ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ కె. మౌనిక అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో మంగళవారం భువనగిరిలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్-2025ను నిర్వహించారు. ఈ టెక్‌ఫెస్ట్‌లో భువనగిరి పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులతో పాటు నాగార్జునసాగర్, నల్లగొండ విద్యార్థులు పలు ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులను వారు పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు సమాజానికి ఎంతో ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి టెక్ ఫెస్ట్ ఒక వేదికగా ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో విధమైన ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను నలుగురిలో ప్రదర్శించినప్పుడే వారితో పాటు తల్లిదండ్రులు, గురువులు, కళాశాలకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం భువనగిరి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు వాయిస్ కంట్రోల్డ్ వీల్‌చైర్ ప్రాజెక్టును ప్రదర్శించారు. ఎవరి అవసరం లేకుంగా రోగి వాయిస్‌తో ఈ వీల్‌చైర్ కదులుతుందని విద్యార్థులు న్యాయ నిర్ణేతలకు వివరించారు. నాగార్జునసాగర్ కళాశాలకు విద్యార్థులు రూ.25వేల వ్యయంతో ఆటో ఓల్ట్ క్రూయిజ్‌ను ప్రదర్శించారు. డైనమో ద్వారా చార్జింగ్ అయ్యే విధంగా దానిని రూపొందించారు. చార్జింగ్ అయిపోయి క్రూయిజ్ ఆగిపోతే, దానిని పెడల్ తొక్కుతూ నడిపితే రీచార్జీ అయి ముందుకు వెళ్లే విధంగా తయారు చేశారు నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు డిజైన్ ఆఫ్ ఆన్ ఆటోమెటికల్లీ రీచార్జి పవర్ యూనిట్ పవర్ ఎలక్ట్రికల్ వెహికిల్ ప్రాజెక్టును ప్రదర్శించారు. ఇటీవల ఎలక్ట్రికల్ వాహనాలు ఎక్కువగా వినియోగంలోకి వచ్చాయని, ఈ వాహనాల్లో అమర్చిన బ్యాటరీ చార్జి అయిపోతే వాహనం నిలిచిపోయే ప్రమాదం ఉందని, దీనికి సోలార్‌తో రీచార్జీ అయ్యే విధంగా మరో బ్యాటరీ ఏర్పాటు చేశారు. దీంతో వాహనం యథావిధంగా ప్రయాణిస్తుందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయా కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టును వాటిలో ప్రత్యేకలను న్యాయనిర్ణేతలు డీఈ వెంకటేశ్వరు, ప్రొఫెసర్ మౌనికలు పరిశీలించారు. నల్లగొండ కళాశాలకు చెందిన ప్రాజెక్టుకు ప్రథమ స్థానంలో ఎంపికచేసి ఆ విద్యార్థులను స్టేట్ లెవల్‌కు ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ రాజగోపాల్‌రెడ్డి, ఎన్.రామానాయుడు, సాయిరాం, యాదగిరిరెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బ్యాటరీ, సోలార్ ఎలక్ట్రికల్ వెహికిల్‌ను ప్రదర్శిస్తున్న నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది

★ బండి స్వామి, తండ్రి: శుకరయ్య అను నేను తేది: 19.02.2025న రిజిస్ట్రేషన్ ఆఫీసు నుండి NG కాలేజి వెళ్లుచుండగా మార్గ మధ్యలో నాయిన్మ ప్లాటు సర్వే నెం. 433/35, 433/ఈ, 434/35, 435/9, 437/35, 438/35, విస్తీర్ణము: 2541.00 చదరపు గజాల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఎవరికైనా దొరికినట్లయితే 6301895800 గల నెంబర్‌కు ఫోన్ చేయగలరు.
AJY_224161

శక్తి పీఠ యాత్రలు

★ 10 శక్తి పీఠాలు, 10 జ్యోతిర్లింగాలు, నేపాల్, ఖాట్మండు, ముక్తినాథ్, వైద్యనాథ్, సోమనాథ్, ద్వారక, నాగేశ్వర్, 15 రోజులు స్లీపర్ బస్సు, రూ.25000/- హైదరాబాద్, సూర్యాపేట నుండి వి. హనుమంతరావు, సెల్: 9848782131
AJY_ 223943

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/-Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST
9985413365
9985413656
SURYAPET DIST
9703618713,
9985401015
YADADRI BHONGIRI DIST
9985410384

మెనూ పాటించాల్సిందే

భువనగిరి టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాల్సిందేనని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ శరత్ అన్నారు. భువనగిరిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. మెనూ ప్రకారం బీట్‌రూట్ కూడా ఉండాల్సి ఉండగా క్యారెట్ వండటంపై వార్డెన్, వంట సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల నిర్వాహణ తీరు, ఆహార పదార్థాల నాణ్యత ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఇంచార్జీ వార్డెన్ సందీప్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనుముకుల పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి ఆలయ నిర్మాణకర్తలు, నిర్వాహకులు కోట మల్లారెడ్డి-పుష్పలత ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో బ్రహ్మోత్సవం స్నపనం, పుణ్యాహవాచనం, క్షీరాభిషేకం, పుష్పాలంకరణ, సహస్రనామార్చన, మహానైవేద్య నివేదన, తీర్థ ప్రసాదగోష్ఠి, విశ్వంక్సేనారాధన, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణం నిర్వహించారు. గట్టు పాండురంగారెడ్డి-స్వరూప ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పణ జరిగింది.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక.. ఆత్మహత్య

● ఏపీ రాష్ట్రం విజయవాడలో ఘటన

విజయవాడ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తాళలేక తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన వ్యక్తి (63)విజయవాడ గవర్నర్‌పేటలోని ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నట్లు మంగళవారం గవర్నర్‌పేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి గ్రామానికి చెందిన బజ్జూరి నారాయణస్వామి, భార్య విజయ, ముగ్గురు సంతానంతో ఉంటున్నాడు. ఇతను గతంలో టిప్పర్స్ కాంట్రాక్టు వ్యాపారం చేసేవాడు. అందులో నష్టం రావటంతో ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఓ ఫ్యాక్టరీకి డైలీ లేబర్‌ను సప్లయ్ చేస్తున్నాడు. అతను ఈనెల 2వ తేదీన జగ్గయ్యపేట సమీపంలోని ఓ ప్రాంతంలో జరిగిన కార్యక్రమానికి వెళ్లాడు. అక్కడి నుంచి విజయవాడలో మందులు కొనుగోలు చేయటానికి వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పాడు. ఆ రోజు మధ్యాహ్నం కుటుంబ సభ్యులు అతనికి ఫోన్ చేయగా, మందులు కొనుగోలు చేసి వస్తానని చెప్పాడు. రాత్రి వరకు ఇంటికి వెళ్లకపోవటంతో కుటుంబ సభ్యులు అతనికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. ఆ మరుసటి రోజు కుటుంబ సభ్యులు, బంధువులు విజయవాడ వచ్చి ఆరా తీయగా పోలీస్ కంట్రోల్ రూమ్ సమీపంలోని రవి రెసిడెన్సీ 302 రూమ్‌లో బెడ్‌పై చనిపోయి ఉన్నాడు. అతని పక్కన వివిధ రకాల ట్యాబ్‌లెట్లు 20షీట్లు వరకు ఉన్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్థిక ఇబ్బందులు వల్లే నారాయణస్వామి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణసదుపాయం ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మార్చి 15, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నెం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664862601839	[illegible]
శాఖ పేరు: ఆర్మూర్	
069562011910	నాయిక చిన్న గంగారాం
069562012530	తొప్పురం జగేష్
శాఖ పేరు: ఆసిఫాబాద్	
230762000343	మల్లేపల్లి భీమ్ రావు
శాఖ పేరు: భువనగిరి	
380162005503	[illegible]
శాఖ పేరు: చెన్నూర్	
220262000934	సుమ్మయా ఫిర్దౌస్
శాఖ పేరు: దీక్షితకాయత్	
221862002097	[illegible]
221862002790	గుడ్డపర్తి శ్రీధర్
శాఖ పేరు: గద్వాల్	
092062015865	సి నాగరాజు
శాఖ పేరు: మహబూబాబాద్, తెలంగాణ	
362962003179	బోయినపల్లి నరేష్
శాఖ పేరు: హైదరాబాద్- మోతీ నగర్	
236662002311	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-నిజాంపేట II	
492162000072	లక్ష్మీ సౌజన్య బొద్దులూరు
శాఖ పేరు: హైదరాబాద్, ప్రగతి నగర్ II	
457262000197	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- బాలాపూర్ క్రాస్ రోడ్	
726962000722	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-మోహిదీపట్నం	
024562009120	[illegible]
శాఖ పేరు: జగిత్యాల	
280862009430	[illegible]
శాఖ పేరు: జమ్మికుంట	
412762004217	సోమసాని సుధాకర్
412762004222	[illegible]
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130862006329	ప్రబీర్‌కుమార్ ఘోష్
శాఖ పేరు: కోరుట్ల	
775562000778	[illegible]
శాఖ పేరు: లింగంపల్లి	
762162000146	[illegible]
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
750162003889	గిద్దల వీరభద్రం
శాఖ పేరు: మెదక్	
069062024702	[illegible]
069062024686	[illegible]
శాఖ పేరు: మోతుసంగుపేట	
220862001102	వేములవాడ శ్రీనివాస్
220862002020	[illegible]
శాఖ పేరు: ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562005101	[illegible]
204562006218	[illegible]
శాఖ పేరు: నిజామాబాద్	
653162007392	[illegible]
శాఖ పేరు: పెద్దపల్లి	
068362019318	రవీందర్ పన్నం
శాఖ పేరు: పెద్దూరు	
221062000078	[illegible]
శాఖ పేరు: సంగారెడ్డి	
131205010327	[illegible]
శాఖ పేరు: ఉత్నూరు	
222462001174	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131162016873	దమ్మగళ్ల విష్ణువర్ధన్ రెడ్డి
131162019025	[illegible]
131162022846	[illegible]
131105024023	పింజరి గౌసియా బేగం

తేది : 05.03.2025
ప్రదేశం: జగిత్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, నిర్మల్, కొమరం భీమ్ (ఆసిఫాబాద్), ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జోగులాంబ (గద్వాల్), నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, ఖమ్మం.
సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

మహిళ పోరాట దినోత్సవ సభలను నిర్వహించాలి

కట్టంగూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభలను వాడవాడలా జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పజ్జూరి ఉపేంద్ర పిలుపునిచ్చారు. మండలంలోని ఈదూలూరులో మంగళవారం ఉపాధి పనులను ఆమె పరిశీలించి కూలీలతో కలిసి మహిళా దినోత్సవం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

దర్వేశిపురంలో భక్తుల రద్దీ

కనగల్, మార్చి 4:(ఆంధ్రజ్యోతి) మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ, అభిషేక పూజలు నిర్వహించి చీరసారె ఒడిబియ్యం అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఉదయం తెల్లవారుజామున ప్రాంతకాల నిజ అభిషేక పూజలు, లలితాదేవి సహస్రనామాలతో అర్చకులు పూజలు చేసి నాగహారతులిచ్చారు.



నేటి నుంచి సీపీఎం పోరుబాట

చిట్యాల, మార్చి4, (ఆంధ్రజ్యోతి) :ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో నేటి (బుధవారం) నుంచి పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య తెలిపారు. చిట్యాలలో మంగళ వారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి పరిష్కారం కోసం పోరుబాట పట్టనున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పూర్తిచేసి అర్హులకు అంద జేయాలని కోరారు. సమావేశంలో జిట్ట సరోజ, పామునగుల్ల అచ్చాలు, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, బొబ్బల సుధాకర్‌రెడ్డి, లడే రాములు, నెల్లికంటి నర్సింహ పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి



చెత్త డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు హాని కలిగించే డపింగ్ యార్డ్‌ని వెంటనే తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మండలంలోని చందనపల్లి గ్రామ సమీపంలోని చెత్త డంపింగ్ యార్డును మంగళవారం సీపీఎం బృందం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ నల్లగొండ పరిధిలోని చందనపల్లి, ఖాజీరామారం, సూరారం, పానల్లు గ్రామాల్లోన్ని ప్రజలకు చెంత డంపింగ్ యార్డ్ శాపంలా మారిందన్నారు. డంపిగ్ యార్డ్‌ని తొలగించడం కోసం ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కొండ అనురాధ, ఉప్పుల గోపాలు, కొండ వెంకన్న గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య పాల్గొన్నారు.

మాదిగల మహాప్రదర్శన జయప్రదం చేయాలి



శాలిగౌరారంలో డప్పుల ప్రదర్శన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శాలిగౌరారం, మార్చి 4(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 14న నిర్వహించే మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ కోరారు. మహా ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అన్ని మండలాల, గ్రామాల నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో డప్పు బృందాలతో ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కారుపాటి అంబేడ్కర్, సీనియర్ నాయకులు వంగూరి ప్రసాద్, కళామండలి అధ్యక్షుడు వేముల నాగరాజు, బట్ట సైదులు, మాచర్ల ప్రతాప్, గాదె రాజు, పనికెర రమేష్, దుప్పెల్లి వరుణ్ పాల్గొన్నారు.

తీగలు మార్చరూ..స్తంభాలు వేయరూ

మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు విద్యుత్ అధికారుల తీరుతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో తమ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినా బడ్జెట్ సరిపడాలేని పోల్స్, లైన్ షిఫ్టింగ్‌లకు అవకాశం లేదంటూ కారణాలు చెబుతూ ఏళ్ల తరబడి కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-తిప్పర్తి)



గడ్డికొండారంలో నీటి కుంటలో పడి ఉన్న విద్యుత్ స్తంభం

మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సగానికి పైగా పంచా యతీల్లో ఏదో ఒక విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. మండలంలోని జంగారెడ్డి గూడెం గ్రామ శివారులో కొర్వేనిగూడెం గ్రామదారిలో పొలాల వద్ద సుమారు 5 ఫీట్ల ఎత్తు నుంచి మెయిన్ లైన్ విద్యుత్ తీగలు వేలా డుతున్నాయి. కొన్నేళ్లుగా ఈ సమస్యపై రైతులు అధికారులకు చెబుతూనే ఉన్నారు. అయినప్పటికీ ప్రతి ఏడాది ఒకే సాకుతో స్తంభాలు సరిపడా లేవంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు. రాజుపేటలో జనా వాసాలకు అతి దగ్గరగా 11 కేవీ మెయిన్ లైన్ విద్యుత్



రాజుపేటలో ఇంటిపక్కనుంచి వెళ్తున్న 11 కేవీ మెయిన్ లైన్

ఉండడంతో వర్షం వచ్చిన సమయంలో ఇంట్లోని ఏ ఎలక్ట్రానిక్ వస్తువును పట్టుకున్నా వాటికి ఎర్త్ వస్తుంది. ఇళ్లు, గోడలకు సైతం విద్యుత్ షాక్ వస్తుందని భయాందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు అధి కారులకు మొరపెట్టుకున్నా వచ్చి చూశారు తప్పా ఇప్ప టి వరకు లైన్ మార్చడం లేదని వాపోతున్నారు. గడ్డికొండారంలో గ్రామ శివా రులో నీటి కుంటలో విద్యుత్ అదనపు లైన్ స్తంభం పూర్తిగా నీటిలోనే పడిపోయింది. నీటిలో పడిపోయిన లైను ఉన్న స్తంభా నికి ఉన్న విద్యుత్ కనె క్షన్‌తో మరో చోట కు వెళ్లే ఇతర విద్యుత్ లైనుకు కనెక్షన్ ఇచ్చాం. అలాగే స్తంభా లు దూరం ఎక్కువగా ఉండడం వల్ల గాలి వచ్చిన సమయాల్లో తీగలు కదిలి ఎక్కువసార్లు ట్రిప్ అవ డంతో వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ అంత రా యం కలుగుతుంది. అదే గ్రామంలో ఓ ఇంటి ముందే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ వల్ల మూగ జీవాలతో పాటు చూసుకోకుండా ఆ దగ్గరగా వెళ్లేవారు సహితం ప్రమాదానికి గురయ్యే అవకాశం ఎంతైనా ఉందని చెప్ప వచ్చు.

తాత్కాలిక మరమ్మతులతో..

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల వద్ద, గ్రామంలో కానీ ఎలాంటి విద్యుత్ సమస్య వచ్చినా శాశ్వత పరిష్కారాలు చూపడం లేదని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రాజుపేట గ్రామంలో ఎల్‌టీ లైన్, మెయిన్ లైన్లు ఒకే స్తంభానికి ఉండి విద్యుత్ నడిపించడం ద్వారా వర్షాలు వచ్చినప్పుడు స్తంభాల ద్వారా వాటి పక్కన ఉన్న ఇళ్లకు కూడా విద్యుత్ ప్రవాహం జరిగి ఇళ్లలోని పలు ఎలక్ట్రానిక్ పరికరాలకు కూడా విద్యుత్ ప్రసరిస్తుంది. ఇంటి ముందు పచ్చిగా ఉన్నన్ని రోజులు ఇంట్లోకి వెళ్లడానికే భయాందోళన చెందు తున్నారు. అధికారులు మా సమ స్యలను గుర్తించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరు తున్నారు.

శివారు నుంచి వెళ్లేలా చూడాలి



మా ఇంటి పక్కన నుంచి వెళ్తున్న మెయిన్‌లైన్‌తో పాటు అదే స్తంభానికి మరో ఎల్‌టీ లైన్ ద్వారా విద్యుత్ నడుస్తుంది. వర్షం, గాలి వచ్చినా ప్రాణా లు అర చేతిలో పట్టుకొని ఉండాల్సి వస్తుంది. మెయిన్ లైన్‌ను గ్రామశివారు నుంచి వెళ్లేలా చూడాలి

\- కారె రత్నమాల, రాజుపేట

అధికారులకు తెలియజేస్తాం

షిఫ్టింగ్‌కు బడ్జెట్ సమస్య ఎక్కు వగా ఉంది. గడ్డికొండారం గ్రామంలో రైతులు స్థలం చూపిస్తే ట్రాన్స్ ఫార్మర్ మార్చే ఏర్పాట్లు చేస్తాం. రాజుపేటలో గ్రా మస్థుల సూచనల మేరకు లైన్‌ను మార్చేందుకు మాపై అధికారులకు తెలియజేస్తాం.

\- జె. కుమార్, ఇన్‌చార్జి ఏఈ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు

● వేణుగోపాలాచార్యులు, ఏడీఈ



వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్త కుండా అన్ని చర్యలు తీసుకుంటున్న విద్యుత్‌శాఖ ఏడీఈ వేణుగోపాలాచార్యులు తెలిపారు. అందులో భాగంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి ముందుకు సాగు తున్నామన్నారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై తెలిపారు. **(ఆంధ్రజ్యోతి-నల్లగొండ టౌన్)**

ఆంధ్రజ్యోతి : వేసవిలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి చర్యలు తీసు కుంటున్నారు ?

ఏడీఈ : డిమాండ్ మేరకు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిం చేందుకు అన్ని చర్యలు చేపట్టాం. ఇప్పటి కే సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆ దిశగా ముందుకు సాగుతున్నాం.

ఆంధ్రజ్యోతి : యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఏఏ చర్యలు తీసుకుంటున్నారు ?

ఏడీఈ : సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌లో పట్టణంలో 40 ట్రాన్స్‌ఫార్మర్స్‌ను గుర్తించి వాటి సామర్థ్యాన్ని 100 నుంచి 160 కేవీకి పెం చుతున్నాం. అలాగే లో ఓల్టేజి సమస్య 20 ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఈ పనులు ఎప్పటి వరకు పూర్తి అవుతాయి ?

ఏడీఈ : ఇప్పటికే పనుల మంజూరు చేసి పనుల ప్రారంభించాం. త్వరలోనే పనులన్నింటి పూర్తి చేసి వాటిని వినియోగంలోకి తీసుకవస్తాం. తద్వారా విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టనున్నాం.

ఆంధ్రజ్యోతి : పట్టణంలో మొత్తం విద్యుత్ కనెక్షన్‌ల సంఖ్య ఎంత ?

ఏడీఈ: నల్లగొండలో ప్రస్తుతం విద్యుత్ వినియోగదారుల సంఖ్య అన్ని కేటగిరిలు కలిపి 1.17 లక్ష వరకు ఉంటుంది.

ఆంధ్రజ్యోతి : ప్రస్తుతం గృహజ్యోతి దరఖాస్తులకు అవకాశం ఉందా?

ఏడీఈ : గృహజ్యోతి పథకం కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేదు. మొన్నటి వరకు కూడా అక్కడా తప్పులు పడి పథకానికి అర్హత పొందలేదో వారికోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కరెక్షన్ చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాను సారం కొత్త దరఖాస్తులను స్వీకరిస్తాం.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మర్రిగూడ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభం కానున్నందున మర్రిగూడ కేంద్రంలో ఆదర్శ మోడల్ స్కూల్, కేజీబీవీ రెండు పరీక్ష కేంద్రాల్లో అధికా రులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరిం టెండెంట్ సంపత్‌కుమార్, శివ స్వరూపరాణి తెలి పారు. మొదటి సంవత్సరం 394, రెండో సంవత్సరం 397మంది హాజరవుతున్నట్లు తెలిపారు. వీరి వెంట డీవోలు వంశీ, రిష పలువురు ఉన్నారు.

అరెస్టులు ఉద్యమాలను ఆపలేవు



పోలీసుల అదుపులో అంగన్‌వాడీ కార్యకర్తలు

నాంపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి):సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మంగళ వారం ధర్నాకు వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులను అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. లాఠీలు, తూటాలు ప్రజా ఉద్యమాలను ఆపలేవన్నారు. అరెస్టు అయిన వారిలో నాంపల్లి చంద్రమౌళి, ఎదుళ్ల థెరిసా, కాసం వెంకటమ్మ ఉన్నారు.

సామాజిక సేవలో యువత పాలుపంచుకోవాలి



నాంపల్లి : నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నాంపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో యువత పాలుపంచుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులతో సమావేశమై మాట్లాడారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న నాంపల్లి మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని విజయ వంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ఇప్పటి వరకు 453 మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు ఆయన తెలిపారు. కమిటీలను ఏర్పాటు చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, నాయకులు కుంభం కృష్ణారెడ్డి, ఏరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, గట్టుపల్లి నర్సిరెడ్డి, వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, కొండల్, యాదగిరి, భిక్షం ఉన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు రండి

మునుగోడు రూరల్ : కిష్టాపురం గ్రామ రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరింది ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రాధారమేష్, ఆలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కిష్టయ్య, మునుకుంట్ల పరమేష్, బోయ సురేష్ పాల్గొన్నారు.

జ్ఞాపకశక్తిపై పట్టు సాధిస్తే ఎదుగుదల

కట్టంగూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు జ్ఞాపకశక్తిపై పట్టు సాధిస్తే జీవితంలో ఎదుగుతారని మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు, స్క్వాడ్రన్ లీడర్ జయసింహ అన్నారు. మండలంలోని అయిటిపాముల, కేజీబీవీ, పామనగుండ్ల, కట్టంగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం దిశానిర్దేశం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం వచ్చినప్పటికి జ్ఞాపకశక్తి కీలకమన్నారు.

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి

రామగిరి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహరావు అన్నారు. స్థానిక కళాశాలలో సోమవారం తిరుమలగిరి, నాగార్జునసాగర్, నల్లగొండ, సూర్యాపేట కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. సూర్యాపేట మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థినీలు సివిల్ విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకోగా నాగార్జునసాగర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానం గెలుచుకున్నారు. నల్లగొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రథమ స్థానం గెలుచుకోగా, సూర్యాపేట మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీలు ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సృజన టెక్ ఫెస్ట్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి టెక్‌ఫెస్టుల్లో పాల్గొనడానికి కావాల్సిన వసతులు సమకూర్చుతామని అన్నారు. కార్యక్రమంలో సివిల్ విభాగం జిల్లా కో-ఆర్డినేటర్ విజయ శారద, కంప్యూటర్ సైన్స్ విభాగం జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీ మాధురి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

ఒక్క రోజు ఉపాధ్యాయులు

● పలు పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



నల్లగొండ : దేవరకొండ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చిట్యాలరూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్రాంపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్, డీఈఓతో పాటుగా ఉన్నతాధికారుల పాత్రలను పోషించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● చండూరు రూరల్ : మండలంలోని బంగారిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఎం రామలింగయ్య బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నరసింహచారి, టి.వెంకటేశ్వర్లు, అరుణ, బాబమ్మ, తులసి, యశోధ, శోభ పాల్గొన్నారు.

● నల్లగొండ : దేవరకొండ రోడ్డులోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు పాఠశాలను బోధించారు ప్రధానోపాధ్యాయుడు ఎండీ యూసువోద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిట్యాల మండలం గుండ్రాంపల్లి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



చండూర్ రూరల్: బంగారిగడ్డలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పీఆర్టీయూ నాయకుల సంబురాలు



కట్టంగూరు: ఎంఈవో అంజయ్యకు స్వీటు తినిపిస్తున్న ఉపాధ్యాయులు

మర్రిగూడ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో ఆ సంఘం నాయకులు మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. భోజన అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బాలరాజు, బిట్టు శ్రీనివాస్, బాలాజీ నాయక్, లింగస్వామి, సిరాజ్ ఉన్నారు.

కట్టంగూరు : మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, ఎంఈవో అంబటి అంజయ్యకు ఆ సంఘం నాయకులు స్వీటు తినిపించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాస్, జిల్లా బాధ్యులు చింతల వెంకట్ రెడ్డి, పంతంగి విఠల్, మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, సట్టు గోపి, మండల అసోసియేట్ అధ్యక్షుడు పుల్లయ్యఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

(5వ పేజీ తరువాయి)

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటికే సంబంధితశాఖల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్షల నేపథ్యంలో డీఐఈవో దస్రునాయక్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఎన్ని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు?

డీఐఈవో: జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం.విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకున్నాం.

ఆంధ్రజ్యోతి: జనరల్, వొకేషనల్‌కు ఎంత మంది పరీక్ష రాస్తున్నారు?

డీఐఈవో: ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 28,722 మంది పరీక్షలు రాయనున్నారు అందులో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 11,706 మంది, వొకేషనల్‌లో 2,286మంది పరీక్షలు రాయనున్నారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 12,389మంది, వొకేషనల్ విభాగంలో 2,341మంది పరీక్ష రాయనున్నారు.

ఆంధ్రజ్యోతి: ఎంతమంది అధికారులు, సిబ్బందిని నియమించారు?

డీఐఈవో: ఇంటర్ పరీక్షల నిర్వహణకు 1,436 మంది ఇన్విజిలేటర్లును, 52మంది డీవోలను, మరో 52 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను, 52మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియమించాం.అలాగే కస్టోడియన్ సిబ్బంది ఉంటారు. వేసవిదృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.

ఆంధ్రజ్యోతి: నిమిషం ఆలస్యమైతే అనుమతిస్తారా?

డీఐఈవో: ప్రభుత్వ ఆదేశాల మేరకు నిమిషం ఆలస్యమైనప్పటికీ అదనంగా మరో ఐదు నిమిషాల పాటు పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తాం. అయితే ప్రతీ విద్యార్థి పరీక్షా కేంద్రం వద్దకు ముందుగానే చేరుకోవాలి. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్‌శాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తుంది.

ఘనంగా శాస్త్ర స్కూల్ వార్షికోత్సవం




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి జి.సంపూర్ణ ఆనంద్

నల్లగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని శాస్త్ర ది న్యూ ఏజ్ స్కూల్‌లో 4వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రథమ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి జి.సంపూర్ణ ఆనంద్, ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు అక్కెనపల్లి మీనయ్య, కరస్పాండెంట్ లింగయ్య, స్వప్న పాల్గొన్నారు.

డీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): డీటీఎఫ్ జిల్లాకార్యవర్గాన్ని మంగళవార ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స ఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా డి. వెంకటేశం, ఉపాధ్యక్షులుగా పి.ఏడుకొండల్, ఎం. పుష్పలత, ఎన్. గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి గా పి.వెంకులు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఎం.నాగయ్య, టి.వెంకటేశ్వర్లు, వై. మోహన్‌రావు, వి.జగాల్, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎం. సోమయ్య, రాహేల్ కుమారి, అంజయ్య, ఖుర్షీద్‌మియాను ఎన్నుకున్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

నల్లగొండ
5
బుధవారం 5 మార్చి 2025
*** ఇఫ్తార్ : 6.30 | సహర్ : 5.09 (గురువారం)

హెల్ప్‌లైన్ నంబర్లు
దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980
నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు
గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	170	194

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 , కనిష్ఠం 20.4



తాగునీటి కోసం తండ్లాట

ఆంధ్రజ్యోతి పరిశీలన

» తీవ్రమవుతోన్న తాగునీటి సమస్య » ఎండిన చెరువులు.. కుంటలు

» పడిపోతున్న భూగర్భజలాలు » ఒట్టిపోతున్న బోరు బావులు

మిర్యాలగూడ ఎన్నెస్పీ క్యాంపులో ఇదీ పరిస్థితి

తాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. చెరువులు, కుంటలు ఎండిపోతుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి బోర్లు, బావులు ఒట్టిపోతున్నాయి. దీంతో పల్లెల్లోనూ దాహం.. దాహం.. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రోజురోజుకూ విస్తరిస్తున్న పట్టణ జనాభాకు సరిపడా నీరు లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అది కూడా రెండు మూడు రోజులకోసారి నీటి సరఫరా అవుతుండడంతో తాగునీటితోపాటు వినియోగానికి కూడా నీరు సరిపడా లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేస్తున్నా అని చెబుతున్నప్పటికీ, అవి అరకొర మాత్రమే సరఫరా అవుతుండడంతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చుతోంది. పలు ప్రాంతాల్లో 15 రోజులకోసారి మాత్రమే నీటి సరఫరా చేస్తుండడంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునిసిపాలిటీల్లో తాగునీటి సమస్యపై 'ఆంధ్రజ్యోతి' పరిశీలన

దేవరకొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతుండడంతో దేవరకొండ మున్సిపాలిటీలో ఇప్పుడిప్పుడే తాగునీటి సమస్య మొదలైంది. మున్సిపాలిటీలోని 20వార్డులకు రెండు రోజులకు ఒకసారి విడతలవారీగా మిషన్‌భగీరథ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలోని శివారు కాలనీలకు పూర్తిస్థాయిలో సరిపడా తాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేవరకొండ మున్సిపాలిటీలో 20 వార్డులకు ప్రతీరోజు 5.2 ఎంఎల్‌డీ నీరు సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం నాలుగు ఎంఎల్‌డీ నీరు సరఫరా చేస్తున్నారు.

సగం బోరు జలాలే

భువనగిరి పట్టణ జనాభా సుమారు 78వేలు. ప్రభుత్వ నీటి లెక్కల ప్రకారం పట్టణానికి రోజుకు 10 ఎల్‌ఎల్‌డీ జలాలు అవసరం. కానీ పట్టణానికి ప్రధాన నీటి వనరు అయిన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ నుంచి రోజుకు కేవలం సుమారు 4.76ఎంఎల్‌డీ కృష్ణాజలాలు మాత్రమే సరఫరా అవుతున్నాయి. శ్రీధ్ధ వెంచర్ ప్రాంతంతో పాటు, మరికొన్ని కాలనీలకు రోజువారీగా 0.33 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ జలాలు సరఫరా అవుతుండగా, పట్టణవ్యాప్తంగా ఉన్న 120 పవర్ బోర్ల ద్వారా ప్రతీరోజు సుమారు ఐదు ఎంఎల్‌డీ జలాలను సరఫరా చేస్తున్నామని అధికారులు అంటున్నారు. అలాగే ఇందిరమ్మకాలనీ తదితర బస్తీలకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. పట్టణంలోని 35 వార్డులలో సుమారు 12వేల ఇళ్లకు సుమారు 9,500 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. అయితే కృష్ణా జలాలు బస్తీల వారీగా మూడు రోజులకోసారి, బోరు నీళ్లు రోజు విడిచి రోజు సరఫరా అవుతున్నాయి. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ సికింద్రాబాద్ సైనిక్ పురి రిజర్వాయర్‌నుంచి భువనగిరి వరకు కృష్ణా జలాలను సరఫరా చేసే పైప్‌లైనుకు మరమ్మతులు చేసినప్పుడల్లా కలుషిత నీటి సరఫరా అవుతోంది.

పైప్‌లైనులేని శివార్లు..

పట్టణ శివారులోని కొన్ని ప్రాంతాల్లో నేటికీ పైప్‌లైన్ లేదు. మరికొన్ని ప్రాంతాల్లో నిర్మించినప్పటికీ ప్రధాన పైప్‌లైనుకు, బస్తీలైన్‌కు లింక్ కలపకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఇందిరమ్మ కాలనీ ఏర్పడి సుమారు దశాబ్దం గడుస్తున్న నేటికీ ట్యాంకర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. నందగుట్ట సరస్వతినగర్ వాసులు మినీ ట్యాంకు నుంచి ఎవరికి వారుగా పైప్‌లైన్ ఏర్పాటు చేసుకున్నారు.

హుజూర్‌నగర్‌లో దాహం.. దాహం

(ఆంధ్రజ్యోతి, హుజూర్‌నగర్): హుజూర్‌నగర్ మునిసిపాలిటీలో నీటి ఎద్దడి వేధిస్తోంది. ముఖ్యంగా పట్టణంలోని అంబేద్కర్‌కాలనీ, గోవిందాపురం, శ్రీనగర్‌కాలనీ, సాయిప్రభాత్‌నగర్ కాలనీ, ఎన్నెస్పీ క్యాంప్, టీచర్స్ కాలనీ, మల్లన్ననగర్, పాత గో దాంబజార్, పబ్లిక్‌క్లబ్ ఏరియా, ఎన్జీవో కాల నీ, చైతన్యనగర్ తదితర ప్రాంతాల్లో నీటిఎద్దడి నెలకొంది. పట్టణంలోని 28 వార్డులుండగా, సగం వార్డులకు సక్రమంగా నీటి సరఫరా కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాలిటీ పరిధిలో 50వేల జనా భా, 38వేల ఓటర్లు, 28 వార్డులు ఉన్నాయి. కాగా పట్టణంలోని ప్రజలకు ప్రతీరోజు 5.5మిలియన్ లీటర్ల నీరు సరఫరా అవసరం ఉండగా, మిషన్ భగీరథ నీరు 2.5 మిలియన్ లీటర్లు మాత్రమే సరఫరా అవుతుంది. అంటే సగం కూడా సరఫరా కావడంలేదు. మిషన్ భగీరథ నీరునిలిచిన సమయంలో బేతవోలు నుంచి సాధారణ నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో 3 బావులు, 32 పవర్‌బోర్లు, రెండు ట్యాంకర్లు ఉండగా 206 హ్యాండ్ పంపులు ఉన్నాయి. కాగా చేతిపంపులలో సగం కూడా పనిచేయడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. బేతవోలు నీరు మాత్రం సక్రమంగా అందడంలేదు. పట్టణంలో 10వాటర్ ట్యాంకులు ఉన్నా దాంట్లో నాలుగు వాటర్ ట్యాంకులకు సక్రమంగా నీరందడంలేదు.

రూ.50లక్షలతో నీటి సరఫరా పనులు

గత ఏడాది డీఎంటీ నిధులు రూ.50లక్షలతో నీటి సరఫరా పనులు చేశారు. గత వేసవిలో ఆరు ట్యాంకర్లతో నీటి సరఫరా చేశారు. ప్రస్తుతం ఈ ఏడాది మునిసిపాల్టీకి రెండు ట్యాంకర్లు మాత్రమే ఉన్నాయి. కాగా ఈ వేసవికి సంబంధించి నీటి ఎద్దడి నివారణకు...

- మిగతా 7వ పేజీలో...

తాగునీటి ఎద్దడి రానివ్వం



దేవరకొండ మునిసిపాలిటీలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. మునిసిపాలిటీలోని అన్ని కాలనీలకు సరిపడా తాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం. అదనంగా నీటిని సరఫరా చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. మునిసిపాలిటీలోని అన్ని వార్డులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

\- సుదర్శన్, కమిషనర్, దేవరకొండ మునిసిపాలిటీ.

మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా



పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. మిషన్ భగీరథ నీటిని ప్రతీ రోజు సరఫ రా చేస్తున్నాం. పవర్‌బోర్ల ద్వారా కూడా నీటిని అందిస్తున్నాం. ఈ ఏడాది నీటి సమస్యను అధిగమించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి పైప్‌లైన్లు వేస్తున్నాం.

\- కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

» ఉదయం 9 నుంచి 12గంటల వరకు పరీక్షలు » నిమిషం నిబంధన సడలింపు

» అదనంగా ఐదు నిమిషాల వరకు అనుమతి » గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచన

» ఉమ్మడి జిల్లాలో 113 పరీక్ష కేంద్రాలు, 58,222మంది విద్యార్థులు



నల్లగొండలోని ఓ పరీక్షా కేంద్రంలో నంబర్లు కేటాయిస్తున్న సిబ్బంది

నల్లగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు వార్షిక పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షల నిర్వహణకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 113 కేంద్రాలను ఏర్పాటు చేయగా, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఇన్విజిలేటర్లను నియమించారు. మొత్తం 58,222 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. గంట ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోనికి విద్యార్థులను అనుమతిస్తారు. నిమిషం నిబంధనను సడలిస్తూ అదనంగా ఐదు నిమిషాల వరకు పరీక్షకు అనుమతించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. ఎండకాలం దృష్ట్యా ప్రథమ చికిత్స అందించేందుకు ప్రతీ కేంద్రం వద్ద ఏఎన్‌ఎంలను అందుబాటులో ఉంచతున్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేస్తారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కౌన్సిలింగ్ కోసం టెలీమానస్ టోల్ ఫ్రీనెం.14416 ఏర్పాటు చేశారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలు తెలియక ఇబ్బంది పడకుండా వారి తల్లిండ్రులకు ఇంటర్ బోర్డు సెల్‌ఫోన్ మెసేజ్‌లు కూడా పంపించింది. ఈ మెసేజ్‌లలో పరీక్షా కేంద్రాల వివరాలతో పాటు పలు సూచనలు చేసింది.

జిల్లాల వారీగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇలా..

జిల్లా	పరీక్షా కేంద్రాలు	ప్రథమ సంవత్సరం	ద్వితీయ సంవత్సరం	మొత్తం
నల్లగొండ	52	13,992	14,730	28,722
సూర్యాపేట	32	8,640	8,308	16,948
యాదాద్రి	29	6,252	6,300	12,552
మొత్తం	113	28,884	29,338	58,222

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

» కేంద్రాల వద్ద 144సెక్షన్ » మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్ఠ నిఘా

» 'ఆంధ్రజ్యోతి'తో డీఐఈవో దస్రునాయక్



ఇంటర్వ్యూ Interview

నల్లగొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 9 నుంచి 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

- మిగతా 8వ పేజీలో...

హంస వాహనంపై నృసింహుడు



● కొనసాగుతున్న అలంకారోత్సవాలు, వాహన సేవలు
● ఉదయం వటపత్రశాయిగా, సాయంత్రం హంసవాహనంపై దర్శనం
● అలరించిన సినీగాయకుల గీతాలాపనలు

• 6లో

ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

» ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసిన అధికారులు
» తుమ్మడం పైలెట్ గ్రామంగా ఎంపిక
» గ్రామంలో మొత్తం 260 మంది లబ్ధిదారులు

• 8లో



తుమ్మడం గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గుపోసిన అధికారులు

రూ.3.5 లక్షలిస్తే ఎకరా భూమి

• 6లో

'నీట్'కు అన్ని ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండలో నీట్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మే 4న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్)కు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను ఆమె పరిశీలించారు. చర్లపల్లి వద్ద ఉన్న విపస్య, మీర్‌బాగ్ కాలనీలోని నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో నీట్ కేంద్రాల ఏర్పాటుకు మౌలిక వసతులను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లాలో ఐదు నీట్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, అందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్పీఆర్, నారాయణ, అరబిందో పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్డీవో అశోక్‌రెడ్డిని ఆదేశించారు. ఆమె వెంట డీఈవో భిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు ఉన్నారు.

క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

(ఆంధ్రజ్యోతి, కొండమల్లేపల్లి): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. హాస్టల్ వంట గది, స్టోర్‌రూమ్, కూరగాయలు, బియ్యం నిల్వలను పరిశీలించారు. తరగతి గదులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో తాను సందర్శించినప్పుడు పాఠశాల పరిశుభ్రత సరిగాలేదని, ప్రస్తుతం కిచెన్‌రూమ్‌తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ శౌరీ, సిబ్బందిని అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి చాక్లెట్లు పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో బాలరాజురెడ్డి ఉన్నారు.

గుడిపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, పెద్దఅడిశర్లపల్లి): గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తనిఖీ చేశారు. డాక్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఎక్కువ మంది సిబ్బంది సెలవులో ఉండడంపై వారి సెలవు చీటీలను తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవలను డాక్టర్ రాజేష్‌ను అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత ఉన్న మహిళలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, పౌష్టికాహారలోపం కారణమని వైద్యులు తెలిపారు. దీంతో మహిళల్లో పౌష్టికాహారలోపంపై అవగాహన కల్పించేందుకు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో పద్మ, తహసీల్దార్ మధుహాసిని, తదితరులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి రానీయవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

కేతేపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ని గ్రామాల్లో కృష్ణానది నుంచి నీటి సరఫరా జరుగుతోంది? ఎన్ని గ్రామాల్లో బోర్ల నీరందుతోంది? తదితర విషయాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితి ఉందా? అని ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ వేసవి నాలుగు నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి ఎద్దడి ఏర్పడితే అందుబాటులో ఉండే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట కలెక్టర్ అనుమతితో బోర్లు వేయిస్తామన్నారు. ఈజీఎస్ నిర్వహించే నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్, షేడ్‌నెట్‌లు ఏర్పాటుచేసే పనులు వేగవంతం కావాలని ఆదేశించారు. ఉపాధి కూలీలు 100కు తగ్గకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఎంపీవో నాగలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సాయికుమార్, ఏపీవో సురేందర్, కృష్ణానీటి గ్రిడ్ ఏఈ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మహిళా ఉద్యోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు మురళి

నల్లగొండ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నిజ జీవితంలో ఉరుకులు పరుగులతో ఉండే మహిళా ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం టీఎన్జీవోస్ భవన్‌లో వైద్యశాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్యశిబిరం నిర్వహణకు సహకరించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ నెల 6, 7న నిర్వహించే క్రీడా పోటీల్లో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, గైనకాలజిస్టు వసంత కుమారి, రాజేశ్వరి, విశ్వజ్యోతి, అంకాలజిస్టు సందీప్‌గౌడ్, ఫిజీషియన్ విఠల్, ఆర్థో వెంకట్ రెడ్డి, కార్డియాలజిస్ట్ ధరణిధర్, పల్మనాలజిస్ట్ రవి ప్రసాద్ తదితరులు వైద్య శిబిరంలో మహిళా ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నేతలు రమ్య సుధా, కమల, సునీత, సుమలత, విజయలక్ష్మి, స్వప్న, సుజాత, గీతాంజలి, శైలజ, జయసుధ, వంగూరు విజయ్ కృష్ణ, డీఐ రాజు, జయరావు, కే.లక్ష్మయ్య, ప్రదీప్, దశరథ, అజీముద్దీన్, వెంకట్‌రెడ్డి, రణదీప్, పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి



వాగుపై బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

» ఎస్పీ శరత్‌చంద్ర పవార్
» అమ్మనబోలు మూసీవాగు వద్ద పోలీస్ పికెట్

నార్కట్‌పల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కుపాదం మోపాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ స్థానిక పోలీసులను ఆదేశించారు. ఇసుక రవాణాదారులతో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం మండలంలోని అమ్మనబోలు మూసీ వాగును ఆయన పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా సమాచారంతో వెళ్లిన రెవెన్యూ సిబ్బంది కళ్లుగప్పి ట్రాక్టర్లతో పరారైన ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎస్పీ మూసీ వాగును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యథేచ్ఛగా ఇసుక అక్రమరవాణా చేస్తున్న వారిని ఉపేక్షించవద్దన్నారు. జిల్లా సరిహద్దుకు వచ్చే బ్రిడ్జి ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్రిడ్జి మీదుగా వెళ్లే వాహనాల వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ అవసరాలకు ఇసుక రవాణాచేసే వాహనాలను సంబంధిత అధికారుల అనుమతి ఉంటే అనుమతించాలని ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీ శివరాంరెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతి, తదితరులు ఉన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నల్లగొండ టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌నుంచి బయలుదేరి 10 గంటలకు కనగల్ చేరుకొని అక్కడ నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీని ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్, మహీంద్రా యూనివర్సిటీ సహకారంతో చేస్తున్న గ్లకోమా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. తదనంతరం కనగల్ కస్తుర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్నం 1గంటకు అక్కడిని బయలుదేరి 1.15గంటలకు నల్లగొండ పట్టణానికి చేరుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు నల్లగొండ నుంచి బయలుదేరి రాత్రి 7గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

కమిషనర్ యూసుఫ్.. ఎంత బరువైనా ఉఫ్

» జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ ఎంపిక
» స్నాచ్ విభాగంలో రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి

• 6లో

బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి

కొండమల్లేపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యమిచ్చి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల భవిష్యత్ దృష్ట్యా ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. సమావేశంలో రమావత్ లక్ష్మణ్‌నాయక్, పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి: డీటీ

చింతపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వేంకటేశ్వరనగర్‌లో పలు పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులకు లూజ్ పెట్రోల్ విక్రయిస్తున్నట్లు సమాచారం వస్తే వెంటనే బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నెరవేరనున్న సొంతింటి కల

● తుమ్మడంలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం ● ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసిన అధికారులు ● పైలెట్ గ్రామంగా తుమ్మడం ఎంపిక

నిడమనూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండలంలోని తుమ్మడం గ్రామంలో మంగళవారం అధికారులు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన పెదమాము అనిత, జూలూరి వెంకటరమణ అనే ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోశారు. ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేసి జియో ట్యాగింగ్ ద్వారా లబ్ధిదారుల ఫొటోలను అధికారులు అనుసంధానం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను ఆహ్వానించలేదు. కేవలం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారుల సమక్షంలో ఇళ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి గంగుల లింగయ్య శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాల అమలుకోసం మండలంలోని తుమ్మడం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపికచేసి సంక్షేమ పథకాల అమలుకోసం లబ్ధిదారులను గుర్తించారు. గ్రామంలో తొలుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకోసం 370 మంది లబ్ధిదారులను గుర్తించి ప్రజాపాలన సమావేశంలో ప్రొసిడింగ్ పత్రాలు కూడా అందించారు. కానీ లబ్ధిదారుల సంఖ్యను 260కి కుదించారు. అందులో కూడా గుడిసెల్లో నివాసం ఉంటూ సొంత స్థలం ఉన్న వారికి మొదట ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మండలంలో పేద ప్రజలు ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం కోసం 12ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలని భావించినప్పటికీ నియోజకవర్గంలో ఒక్క ఇంటి నిర్మాణం కూడా జరగలేదు. ఎట్టకేలకు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పేదోవారి సొంతింటి కల సాకారం అవుతుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల లింగయ్యతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సలికంటి వెంకటేశ్వర్లు, కందుకూరి బాబు, మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాస్‌యాదవ్, బుర్రి వెంకన్న, కూకుట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



తుమ్మడంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోస్తున్న పంచాయతీ కార్యదర్శి లింగయ్య

పరిమితికి మించితే చర్యలు

● జే. గోపాల్‌రావు, ఎస్ఐ, నిడమనూరు.

నిడమనూరు మండలంలో ఆటోలు, జీపులు తదితర ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు హెచ్చరించారు. నేరాల అదుపు, దొంగతనాల నివారణ, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, వాహన తనిఖీల గురించి ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.



(ఆంధ్రజ్యోతి-నిడమనూరు)

ఇంటర్వ్యూ Interview

ఆంధ్రజ్యోతి: పరిమితికి మించి ప్రయాణికులతో తిరుగుతున్న ప్రైవేటు వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నాం. వాహనాల యజమానులను హెచ్చరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: కూలీల ఆటోల ప్రమాదాలపై మీరేమంటారు?

ఎస్ఐ: ఎక్కువ మంది కూలీలతో ఆటోలు తిరుగుతున్నందున ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగం కూడా ప్రమాదాలకు ఓ కారణం. తరచుగా ఆటోవాలాలు, కూలీలకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం. వాహనాలకు బీమా తప్పనిసరిగా ఉండాలని హెచ్చరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పొలాల వద్ద రైతులకు సంబంధించిన ట్రాక్టర్లు, మోటార్లు, కాపర్ వైర్ల దొంగతనాలు జరుగుతున్నాయి?

ఎస్ఐ: రైతు ట్రాక్టర్ దొంగతనం జరిగితే కేసును సకాలంలో చేదించాం. మోటార్లు, కాపర్ వైర్ల దొంగతనాలు ఇటీవల జరగలేదు.

ఆంధ్రజ్యోతి: సివిల్ కేసుల గురించి చెప్పండి?

ఎస్ఐ: సివిల్ కేసుల గురించి మేము పట్టించుకోవడం లేదు. కోర్టుల్లో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ సమస్య పరిష్కారం గురించి చెప్పండి?

ఎస్ఐ: ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

పరీక్షలకు సర్వం సన్నద్ధం



నాగార్జునసాగర్‌లో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న సిబ్బంది

దేవరకొండ, నాగార్జునసాగర్, కొండమల్లేపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో ఇంటర్ పరీక్షలకు 10 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి దస్రునాయక్ మంగళవారం తెలిపారు. ఈ నెల 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. బుధవారం ప్రథమ సంవత్సరం, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతాయని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండలో నాలుగు, చింతపల్లి, నాంపల్లి, కొండమల్లేపల్లి, మర్రిగూడలలో ఒకటి, డిండిలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో 2,855 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. దేవరకొండలో ఇంటర్ పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. జీరాక్స్ సెంటర్‌లు మూసివేయాలన్నారు.

సాగర్‌లో మొదటి సారి రెండు పరీక్ష కేంద్రాలు

నాగార్జునసాగర్‌లో మొదటిసారి రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. గత 60 సంవత్సరాలుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంతోపాటు మొదటిసారి బీసీ గురుకుల కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. కొండమల్లేపల్లిలోని ఎస్సీ గురుకుల పరీక్ష కేంద్రంలో 350, క్రాంతి జూనియర్ కళాశాలలో 172 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

● సకాలంలో చేతిపంపులు, బోర్లు మరమ్మతులు చేయించాలి ● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగు, సాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఇరిగేషన్, మిషన్‌భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ అధికారులతో జరిగిన సమావేశంలో సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌లో కలిసి పాల్గొని మాట్లాడారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మార్చి, ఏప్రిల్, మే మూడునెలలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా విధానం కాకుండా గ్రామాల్లో బోర్ల మరమ్మతులు, పైపులీకేజీల గుర్తింపు, చేతిపంపుల రిపేరు పనులను గుర్తించి పూర్తి చేయాలన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాలైన వాడపల్లి, ఇర్కిగూడెం, గణేష్‌పాడ్, శూన్యపాడ్ గ్రామాల ప్రజలు తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తన స్వంత నిధులతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి రక్షిత మంచినీరు అందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్: క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని అభ్యాస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, డైరెక్టర్ పుష్పలత, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బెజ్జం సైదులు పాల్గొన్నారు.

పర్వత్‌రెడ్డి ఆశయాలు సాధించాలి

● పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే దివంగత పల్లా పర్వత్‌రెడ్డి ఆశయాలు సాధించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో జరిగిన పర్వత్‌రెడ్డి 28వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. రైతు కూలీ సంఘాలను ఏర్పాటు చేసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని కొనసాగించిన ఘనత పర్వత్‌రెడ్డికే దక్కిందన్నారు. 1962లో పెద్దవూర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. సమావేశంలో సీపీఐ దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, వలమాల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, పల్లా రంగారెడ్డి, వెంకటేశ్వరరావు, మైనొద్దిన్, యాదయ్య పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం

డిండి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని దాసరి నెమలిపూర్‌లో శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణం వైభవంగా కొనసాగింది. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, జహంగీర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



పెద్దవూర : పొట్టివానితండా పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేములపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రదారులుగా అలరించి చక్కగా విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోరుగు రమేష్, ఉపాధ్యాయులు కన్నెబోయిన వెంకన్న, జ్యోతి, సైదులు, విద్యార్థులు శరణ్య, పల్లవి, నస్రీత్ తదితరులు పాల్గొన్నారు.

● పెద్దవూర : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా పలు పాత్రలు పోషించారు. మండల కేంద్రంలో తీసిన ర్యాలీ ఆకట్టుకుంది. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు తరి రాము బహుమతులు అందజేశారు. అలాగే పొట్టివానితండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఇరుమాది పాపిరెడ్డి అభి నందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సంధ్య, సీహెచ్.గంగమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట : సీపీఎం

మిర్యాలగూడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు ఊరూరా పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మిర్యాలగూడ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం లో ప్రజాస్వామిక విలువలు ధ్వంసం చేసే విధంగా పాలకులు వ్యవహ రిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు అన్ని రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారం దిశగా ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. సమావేశంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రావినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేశ్‌బాబు, సైదమ్మ, గోవిందరెడ్డి, వెంకన్న, రామకృష్ణ, వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయించ లేదని అన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య, కమిటీ సభ్యులు ధర్మాపురం దేవయ్య, సత్యనారాయణ,విజయ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్

ఫసల్ బీమా యోజనను అమలు చేయాలి

వేములపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని మంగాపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో మండలంలోని పలువురు రైతులు పత్తి పంట దెబ్బతిని నష్టపోయారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం యాదగిరి, మద్దిరాల రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, శోభ, సాయిని మున్నయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

14న మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 14న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చింతకుంట్ల గ్రా మ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. మండలంలోని చింతకుంట్ల గ్రామంలో మంగళవారం డప్పు బృందాల ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు చెప్పారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీల వాటాను శాస్త్రీయ బద్ధంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రుద్రమ్మ, శ్రీను, ఎదుళ్ల ఎల్లయ్య సాయిలు, ఇరిగి నగేష్, ఎదుళ్ల శివశంకర్, నల్ల ఆదాము, నల్ల దావీదు, సతీష్, ప్రదీప్, నాని, సైదులు, మధు, గోపి, అమరేందర్ పాల్గొన్నారు.



డప్పు ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఉన్నత శిఖరాలను చేరుకోవాలి : ఎంఈవో అంజయ్య

చింతపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎంఈవో అంజయ్య తెలిపారు. మండలంలోని నెల్వలపల్లికి చెందిన ప్రణవ్ గ్రూప్ ఆఫ్ ఛైర్మన్ బూరుగు రవికుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్‌తో పాటు పుస్తకాలను అందించారు. సభ్యులు రాంకమల్, సంధ్యా, కర్రమ్, సుధీర్, శరత్ చంద్ర,హెచ్ఎంలు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ స్టార్ ఆధ్వర్యంలో..

పెద్దఅడిశర్లపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ స్టార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పీఏపల్లి, గుడిపల్లి మం డలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదో తరగతి విదార్థులకు పరీక్ష ప్యాడ్‌మెటీరియల్స్ మంగళవారం పంపిణీ చేశారు. దాతలు డాక్టర్ ప్రజ్ఞరెడ్డి, డాక్టర్ వెంకట్‌రెడ్డి పాల్వాయి సహకారంతో ఉమ్మడి మండలంలో 319 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



పెద్దవూర : విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న లయన్స్ క్లబ్‌ప్రతినిధులు

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

(5వ పేజీ తరువాయి)

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటికే సంబంధితశాఖల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్షల నేపథ్యంలో డీఐఈవో దస్రునాయక్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఎన్ని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు?

డీఐఈవో: జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాం. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా కేంద్రాలు ఏర్పాటుచేశాం.

ఆంధ్రజ్యోతి: జనరల్, వొకేషనల్ విద్యార్థులు ఎంత మంది పరీక్ష రాస్తున్నారు?

డీఐఈవో: ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 28,722 మంది పరీక్షలు రాయనున్నారు. అందులో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 11,706మంది, వొకేషనల్‌లో 2,286మంది పరీక్షలు రాయనున్నారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 12,389మంది, వొకేషనల్ విభాగంలో 2,341మంది పరీక్ష రాయనున్నారు.

ఆంధ్రజ్యోతి: మాల్‌ప్రాక్టీస్ జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టారు?

డీఐఈవో: పరీక్షల సందర్భంగా ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నాం. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. పరీక్ష రోజు జిరాక్స్ కేంద్రాలు మూసివేయిస్తాం. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఎంతమంది అధికారులు, సిబ్బందిని నియమించారు?

డీఐఈవో: ఇంటర్ పరీక్షల నిర్వహణకు 1,436 మంది ఇన్విజిలేటర్లను, 52మంది డీవోలను, మరో 52 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను, 52మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియమించాం. అదేవిధంగా కస్టోడియన్ సిబ్బంది ఉంటారు. వేసవి కాలం దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.

ఆంధ్రజ్యోతి: నిమిషం ఆలస్యమైతే అనుమతిస్తారా?

డీఐఈవో: ప్రభుత్వ ఆదేశాల మేరకు నిమిషం ఆలస్యమైనప్పటికీ అదనంగా మరో ఐదు నిమిషాల పాటు పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తాం. అయితే ప్రతీ విద్యార్థి పరీక్షా కేంద్రం వద్దకు ముందుగానే చేరుకోవాలి. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదు. చేతి గడియారం కూడా తీసుకురావద్దు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్‌శాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తుంది.

16 గోవుల పట్టివేత

కొండమల్లేపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెన్నారం గేటు వద్ద మినీ డీసీఎంలో అక్రమంగా తలిస్తున్న 16 గోవులను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన గోవులను నాగర్‌కర్నూల్ జిల్లాలోని వెల్దండలోని గురునానక్ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలి పారు. ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కొండమల్లేపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండలంలోని కేశ్యతండా వద్ద డీసీఎంలో 60 బస్తాలలో సుమారు 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా కొండమల్లేపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు డీసీఎంను సీజ్ చేసి కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

బీఆర్ఎస్ నేతకు నివాళి

అడవిదేవులపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తనంది కొండ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమావత్ బాలు ఇటీవల మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి మంగళవారం బాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట ధనావత్ చిట్టిబాబునాయక్, ధనావత్ బాలాజీనాయక్, కుర్ర సేవ్యానాయక్, కొత్త మర్రెడ్డి, భీమానాయక్, పేర్ల లింగయ్య, కనిగిరి శ్రీను, బండి వెంకటేశ్వర్లు, ఎండీ.షోయబ్, వినోద్‌నాయక్, శ్రీనునాయక్, కేశబోయిన కొండలు, పకీరానాయక్, గోపాలకృష్ణ, వడిత్య శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

హాలియా, మార్చి 4(ఆంధ్రజ్యోతి): వారం రోజుల క్రితం హాలియా మున్సిపాలిటీకి చెందిన సీనియర్ టైలర్ కొంగరి రవి ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడడంతో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న హాలియా టైలర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో రూ.14 వేలు ఆర్థిక సహాయాన్ని కొంగరి రవికి మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా రవిని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయిటిపాముల శ్రీనివాస్, సెక్రటరీ మునిని యాదగిరి, గౌరవ అధ్యక్షుడు గడ్డం రమణయ్య, ఆదిమూల ఆంజనేయులు, కోశాధికారి ఆయిటిపాముల రాము, సలహాదారు గడ్డం కృష్ణ, చిట్టిమళ్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి పాల్గొన్నారు



ఆర్థిక సాయం అందిస్తున్న టైలర్స్ అసోసియేషన్ నాయకులు

వైభవంగా రథోత్సవం

చింతపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని నెల్వలపల్లిలో మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ముందు స్వస్తి పుణ్యావాచనం, రథాంగహోమం, కుంబబలి, ఉత్సవ విగ్రహాలను రథంపై పెట్టి గ్రామ పుర వీధులగుండా ఊరేగించారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అంగిరేకుల నాగభూషణ్, గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రణవ్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ బూరుగు రవికుమార్, ప్రధాన పూజారి నరసింహశర్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

మాడ్గులపల్లి, మార్చి 4, (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న అంగన్‌వాడి టీచర్లు, ఆయాలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని ఇందిరాపార్క్ వద్ద నిరసన వ్యక్తం చేస్తుంటే అక్కడికి వెళ్లనీయకుండా ముందస్తు అరెస్ట్ చేయించడం సరి కాదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సులోచన, అరుణ, జానకి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

దేవరకొండ : అంగన్‌వాడీ టీచర్లు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండలో అంగన్‌వాడీలు చలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తుగా సీఐటీయూ నేతలను అరెస్ట్ చేశారు. అనంతరం విడుదల చేశారు. అరెస్టయినవారిలో బిజిలి లింగయ్య, ఎగ్‌బాల్, నిరంజన్ ఉన్నారు.